ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 4
సంచిక : 94

శుక్రవారం 17 అక్టోబర్ 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD


## కరెంటు సరఫరా ప్రై'వేటు'!



2



## నల్సార్‌లో స్థానికులకు 50-శాతం సీట్లు..

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని కేబినెట్ తీర్మానం చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో ఇవాళ (గురువారం) మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌కి సంబంధించిన విషయాలను మీడియాకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ( వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లపై 23వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.కేంద్రం సహకరించక పోయినా.. తెలంగాణలో 1.48లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇంత దిగుబడి రాలేదని తెలిపారు. 80లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయాల్సి ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం రూ. 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే తీసుకుంటామని అంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గింజను కొనాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు. సన్న వరికి రూ.500బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. కొడంగల్, హుజూర్ నగర్, నిజామాబాద్‌లో కొత్తగా మూడు వ్యవసాయ కాలేజీలు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశామని వెల్లడించారు. ప్రజాపాలన ఉత్సవాల కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. నల్సార్‌లో స్థానికులకు 50శాతం సీట్లు..నల్సార్ యూనివర్సిటీకి ఏడు ఎకరాలు ఇవ్వాలని కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. నల్సార్‌లో స్థానికులకు 50శాతం సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. మెట్రో రైల్ రెండోదశ ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం కొర్రీలు పెట్టిందని అన్నారు. కొత్త ప్రతిపాదనల కోసం ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేశామని వివరించారు. ఆర్ అండ్‌బీలో 5,565 వేల కిలోమీటర్ల హామ్ రోడ్ల టెండర్లకు మంత్రిమండలి ఆమోదించిందని వెల్లడించారు. కృష్ణా - వికారాబాద్ రైల్వేలైన్ భూ సేకరణకు ఆమోదించామని తెలిపారు. మున్ననూర్, శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కేబినెట్ కీలక నిర్ణయాలివే...1.



వానాకాలంలో 1.48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. దేశంలోనే ఇది రికార్డు స్థాయి ఉత్పత్తి. ఇందులో రాష్ట్రంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌరసరఫరాల విభాగం అంచనా వేసింది.కంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించింది. మరో 15 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. వానాలం సీజన్‌లో పండించిన ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో త్వరగా జమ చేయాలని నిర్ణయం తీసుకుంది.

## కొత్త వ్యవసాయ కళాశాలలు..

**విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు.. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.**

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో ఇవాళ(గురువారం) మంత్రి మండలి సమావేశం ఏర్పాటు అయింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపై చర్చించినట్లు సమాచారం. మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

### బీసీ రిజర్వేషన్లపై చర్చ..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయవాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కొత్త వ్యవసాయ కళాశాలలు.. అలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్ వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు.. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు మంత్రి మండలి నిర్ణయించింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

## బిసి బంద్‌కు బిజెపి మద్దతు



హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

బిసిలకు న్యాయం చేసేందుకు ఎంపి ఆర్. కృష్ణయ్య ఇచ్చిన పిలుపుకు బిజెపి పూర్తిగా మద్దతు ఇస్తుందని ఆ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పేర్కొన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో బిసి జెఏసి నాయకులు బిజెపి కార్యాలయానికి వచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కుల సంఘాలు, బిసి సంఘాల ప్రతినిధులు కలిసి బిసిలకు న్యాయం చేయాలనే లక్ష్యం తో ఏర్పడిన ఈ జెఏసి, 18వ తేదీ బంద్ కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఈ బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బిసిల న్యాయం కోసం బిజెపి అండగా నిలుస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు తెలిపారు. బిసిలకు న్యాయం చేయాలనే డిమాండ్ జెఏసి చేపట్టిన ఉద్యమానికి మా పార్టీ మద్దతు ఉంటుందని, బిసిల హక్కుల కోసం ఆర్. కృష్ణయ్య సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారని అన్నారు. బిసి సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా అభినందించారు. బిజెపి మాత్రమే బిసిలకు న్యాయం చేయగలిగిన పార్టీ అన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ డిక్లరేషన్ చేసి ఇప్పుడు ఆ పనిని ఇప్పుడు ఇతరులపై మోపుతుందన్నారు. ప్రజలు, బిసి సంఘాలు, ఓబిసి సమాజం ఈ విషయాన్ని గమనిస్తున్నారని అన్నారు.




## ఏ-మ్యాట్ పరీక్షల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఎస్.వీ.ఎన్ రాకేష్

- స్టేట్ సెకండ్ ర్యాంకు నిహారిక,
- స్టేట్ థర్డ్ ర్యాంక్ శ్రావ్యశ్రీ
- రాష్ట్ర స్థాయి పరీక్షలో ఎస్.వీ.ఎన్ విద్యార్థుల విజయ పరంపర!
- ఎస్.వీ.ఎన్ లో క్వాలిటీ తో కూడిన బోధన వల్లనే స్టేట్ ర్యాంకులు

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన ఎస్.వీ.ఎన్ డిజిటల్ హైస్కూల్ విద్యార్థులు ఏ మ్యాట్ పరీక్షల్లో స్టేట్ ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థి జి రాకేష్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. చింత కింది నిహారిక స్టేట్ సెకండ్ ర్యాంకు, పురం శ్రావ్యశ్రీ స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించింది.ఎస్.వీ.ఎన్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఏ-మ్యాట్ (A-MAT - అకాడమిక్ మెరిట్ అసెస్‌మెంట్ టెస్ట్) పరీక్షలో అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఈ పరీక్షను ఈ-అభ్యాస్ అకాడమీ నిర్వహించింది.

రాష్ట్రం నలుమూలల నుండి అనేక పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు.

ఈ కఠినమైన పోటీలో విద్యార్థులు ప్రత్యేకమైన ప్రతిభతో మెరిశారు. జి. రాకేష్ రాష్ట్ర మొదటి ర్యాంకు (9వ తరగతి) చి. నిహారిక - రాష్ట్ర రెండవ ర్యాంకు (5వ తరగతి) పురం శ్రావ్యశ్రీ రాష్ట్ర మూడవ ర్యాంకు (5వ తరగతి) సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అయింది. వారి కృషి, పట్టుదల, మరియు మా ఉపాధ్యాయుల (గురువుల) మార్గదర్శకత్వంతోనే ఈ అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయి.

ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పతకాలు సర్టిఫికెట్లు మరియు మెరిట్ బహుమతులు అందజేయబడతాయనీ నిర్వాహకులు ప్రకటించారు. పాఠశాల విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనకు గుర్తింపుగా, ఈ-అభ్యాస్ అకాడమీ నుండి మా పాఠశాలకు శ్రేష్ఠతా పత్రం మరియు ఉత్తమ ప్రతిభ కనబర్చిన పాఠశాల పురస్కారం ప్రదానం చేయనున్నారు.

విద్యార్థుల అసాధారణ విజయం పట్ల హర్ష... విద్యార్థుల అసాధారణ విజయం పట్ల ఎస్.వీ.ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి, డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ లు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అత్యుత్తమ బోధన చేయడం వల్లనే ఈ మంచి ఫలితాలు సాధ్యమవుతున్నాయని చెప్పారు. తమ పాఠశాలలో ఐఐటి, నీట్ తరగతులను నిర్వహించడంలో మంచి పరిణతితో కూడిన బోధన ఉందని చెప్పారు. జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా ఎస్వీఎంలో ఐఐటి తరగతులు జరుగుతున్నాయని చెప్పారు దేనికి ప్రతిఫలంగానే ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించామని వారు ధీమా వ్యక్తం చేశారు.

స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ రాకేష్





స్టేట్ సెకండ్ ర్యాంకర్ చింతకింది నిహారిక



పురం శ్రావ్య శ్రీ థర్డ్ ర్యాంకర్

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
17 అక్టోబర్ 2025





# కరెంటు సరఫరా 'ప్రై'వేటు'!

**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్**

విద్యుత్ రంగంలో పెద్ద మార్పును కేంద్రం తీసుకొస్తోంది. ఒకే ప్రాంతంలో బహుళ విద్యుత్ పంపిణీ సంస్థలను (డిస్కమ్స్) ప్రతిపాదించాలని నిర్ణయించింది. ప్రభుత్వ డిస్కంలకు పోటీగా ప్రైవేటుకు దారాదత్తం చేసేందుకు సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో నడిచే డిస్కంలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడిని అధిగమించడంతో పాటు, వాటిని పరిష్కరించడానికి, సమర్థవంతమైన వనరుల వినియోగం, మెరుగైన సేవా నాణ్యతను అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ విద్యుత్ చట్టానికి సవరణ ముసాయిదాను విడుదల **మొదటిపేజి తరువాయి**

చేసింది. ఈ ముసాయిదాను తాజాగా రాష్ట్రాల అభిప్రాయానికి పంపించింది. దీని ప్రకారం పస్తుత విద్యుత్ పంపిణీ మౌళిక సదుపాయాలను ఉపయోగించి ఒకే ప్రాంతంలో బహుళ పంపిణీ సంస్థలను (డిస్కమ్లు) పనిచేయడానికి అనుమతిస్తుంది. ప్రస్తుతం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే డిస్కమ్లు ఆధిపత్యం చెలాయించే ఈ రంగాన్ని ప్రైవేట్ భాగస్వామ్యం మరియు పోటీకి తెరవడం ఈ మార్పుల లక్ష్యంగా ముసాయిదా చట్టం వెల్లడించింది. ఈ ముసాయిదాను జారీ చేసిన తేదీ నుండి 30 రోజుల్లోపు అభిప్రాయాన్ని తెలియచేయాలని సూచించింది.విద్యుత్ రంగంలో ప్రైవేట్ రంగ ప్రవేశానికి కేంద్రం తలుపులు.. ప్రస్తుతం దేశంలో దాదాపు 67 డిస్కమ్లు ఉన్నాయి, వాటిలో 16 ఢిల్లీ, ముంబై, ఒడిశా, పశ్చిమ బెంగాల్, గుజరాత్ మరియు దాద్రా నాగర్ హవేలి వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రైవేట్గా నడుస్తున్నాయి. టాటా పవర్, అదానీ గ్రూప్, టోరెంట్ పవర్, సంజీవ్ గోయెంకా గ్రూప్ వంటి ప్రైవేట్ కంపెనీలు కీలక ఆపరేటర్లలో ఉన్నాయి. ఇకన "విద్యుత్ (సవరణ) బిల్లు 2025 ముసాయిదా ప్రకారం, ప్రతిపాదిత మార్పులు ఇప్పటికే ఉన్న పంపిణీ నెట్వర్క్లకు వివక్షత లేని ఓపెన్ యాక్సెస్ను స్పష్టంగా తప్పనిసరి చేస్తాయి. దీనివల్ల బహుళ సరఫరాదారులు ఒకే మౌళిక సదుపాయాలను సమర్థవంతంగా ఉపయోగించుకునే అవకాశం లభిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ప్రతిపాదిత సవరణ ఇప్పటికే ఉన్న పంపిణీ నెట్వర్కు వివక్షత లేని ఓపెన్ యాక్సెస్ను స్పష్టంగా తప్పనిసరి చేస్తుంది. ఇది బహుళ సరఫరాదారులు ఈ మోలిక సదుపాయాలను సమర్థవంతంగా ఉపయోగించుకోగలరని, రిడెండెన్సీని తొలగిస్తుందని మరియు ఇందుకయ్యే ఖర్చులను తగ్గించగలరని నిర్ధారిస్తుంది" అని ముసాయిదా పేర్కొంది.ప్రభుత్వ డిస్కంలకు పోటీగా సంస్థలు.. ప్రస్తుత చట్టం అదే ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వ డిస్కలకు సమాంతరంగా సొంత పంపిణీ నెట్వర్క్లు నిర్మించుకుంటేనే ప్రైవేటు లైసెన్సుదారులను అనుమతిస్తుందని స్పష్టం చేసింది. ఈ కొత్త ప్రతిపాదనతో ప్రైవేట్ కంపెనీలు విద్యుత్ సరఫరా చేయడానికి ఇప్పటికే ఉన్న రాష్ట్ర మోలిక సదుపాయాలను ఉపయోగించుకునే వీలును కల్పిస్తుంది. 2022లో కూడా ఇలాంటి ప్రయత్నం జరిగింది. కానీ రాష్ట్ర ప్రభుత్వాలు మరియు విద్యుత్(రంగ ఉద్యోగి సంఘాల నుండి వ్యతిరేకత రావడంతో దానిని పక్కన పెట్టారు. అయితే మళ్లీ దీన్ని కేంద్రం తెరముందుకు తీసుకొచ్చింది. వనరుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడానికి, సేవా చేయడానికి ఇప్పటికే ఉన్న రాష్ట్ర మోలిక సదుపాయాలను ఉపయోగించుకునే వీలును కల్పిస్తుంది. 2022లో కూడా ఇలాంటి ప్రయత్నం జరిగింది. కానీ రాష్ట్ర ప్రభుత్వాలు మరియు విద్యుత్(రంగ ఉద్యోగి సంఘాల నుండి వ్యతిరేకత రావడంతో దానిని పక్కన పెట్టారు. అయితే మళ్లీ దీన్ని కేంద్రం తెరముందుకు తీసుకొచ్చింది. వనరుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడానికి, సేవానాణ్యతను మెరుగుపరచడానికి మరియు తుది వినియోగదారులకు మరింత సరసమైన మరియు నమ్మదగిన విద్యుత్తును అందించడంలో దోహదపడుతుందని ఇంధన మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# నగరంలో రేవ్ పార్టీ..

## భగ్నం చేసిన పోలీసులు

**రంగారెడ్డి - రోమింగ్ న్యూస్**

మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో రేవ్ పార్టీ కలకలం రేపింది. లింగంపల్లి గ్రామంలోని ఓ ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఫాం హౌస్‌పై పోలీసులు దాడి చేసి రేవ్‌పార్టీని భగ్నం చేశారు. రేవ్‌పార్టీలో 25 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 2 లక్షల 40 వేల నగదు, 15 మొబైల్ ఫోన్లు, 11 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రేవ్ పార్టీలో పాల్గొన్న వారిని మంచాల పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.అయితే.. స్వాధీనం చేసుకున్న వాహనాలలో ఎమ్మెల్సీ వాహనం ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ స్టీకర్ ఉన్న వాహనాన్ని పోలీసులు కనపడకుండా దాచేస్తున్నారని వార్తలు పుట్టుకొస్తున్నాయి. అయితే వాహనంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్టిక్కర్లు, వాహనం లోపల కండువాలు కూడా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ స్టిక్కర్ కనిపించకుండా వైట్ పేపర్‌ను పోలీసులు అతికించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీలో పాల్గొన్న వారిని పోలీసులు తప్పించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌లో తరచూ రేవ్ పార్టీ ఉదంతాలు వెలుగులోకి వస్తోన్నాయి.

## పోషకాహారంతోనే గర్భిణులకు

# సంపూర్ణ ఆరోగ్యం

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**ఆరోగ్యమే మహాభాగ్యం**

**మహిళలకు అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు పిలుపు**

**యాదాద్రి భువనగిరి, రోమింగ్ న్యూస్:**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహరావు అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు ముఖ్య అతిథిగా హాజరై. గర్భిణీలు మంచి పోషకాహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్య వంతంగా..చిన్నపాటి వ్యాయామం. చేస్తే సాధారణ సుఖ ప్రసవం అవుతారని.డెలివరీలు ప్రభుత్వ దవాఖాన లో చేయించుకోవాలని గర్భిణీలకు తెలియజేశారు. ప్రతి అంగన్వాడీ టీచర్ .తన కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలని .నిబద్ధతతో పని చేయాలని త్వరలో అంగన్వాడి టీచర్లుకు ప్రాజెక్ట్ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తానని అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు మరియు 6. నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ భాస్కర్ రావు మాట్లాడుతూ. బరువు తక్కువ ఉన్న పిల్లలకు బాలమృతం ప్లస్ ఇస్తున్నారని. త్వరలో ప్రాథమిక పాఠశాలలకు దగ్గర్లో ఉన్న అంగన్వాడి కేంద్రాలను ప్రాథమిక పాఠశాలలలో కలుపుతామని నిబద్ధతతో పని చేయాలని తెలియజేశారు.అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అవేజ్ చిస్తీ గారు మాట్లాడుతూ. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సమర్థవంతంగా క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని. అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాలు అన్ని అంగన్వాడి కేంద్రాలలో బాగా చేశారని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి మనోహర్. జిల్లా డి ఆర్ డి ఓ. నాగిరెడ్డి. డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ. యశోద. జిల్లా వైద్యశాఖ అడిషనల్ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి. సిడిపిఓలు. సూపర్వైజర్లు. జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది. పోషణ అభియాన్ టీం.అంగన్వాడి టీచర్లు. గర్భిణీలు. బాలింతలు. లబ్ధిదారులు పాల్గొన్నారు.










# యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో అర్జీలను సేకరించిన కలెక్టర్





**యాదాద్రి భువనగిరి, రోమన్ న్యూస్:**

యధావిధిగా ప్రతి గురువారం ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంత రావు.. గురువారం రోజు తన ఛాంబర్ లో గ్రీవెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్..ఆత్మకూరు మండలం రాఘవాపురం చెందిన మచ్చ రాములు అనే వ్యక్తి తన ఇద్దరు ఆడ పిల్లలను గురుకుల పాఠశాల ఎంట్రెన్స్ పరీక్ష రాయడం జరిగిందని, కాని సీటు రాలేదని, గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించగలరని వినతి పత్రంఇవ్వడంతో వెంటనే సంబంధిత గురుకుల ప్రిన్సిపాల్ కు ఫోన్ చేసి సీటు ఇవ్వాలని ఆదేశించారు.గుండాల మండలం బూరుజుబావి గ్రామంలో ప్రభుత్వ భూమి లో అక్రమంగా బోరు బావి వేశారని, తొలగించాలని వినతి ఇవ్వడంతో సంబంధిత డీపీఓ ని వెంటనే పరిశీ లించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.



# రాజ్యాంగం ప్రకారం సమీక్షించలేం

**ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చింది -వనరులు, నిధుల్లేకుండా పార్టీల హామీలు కానీ, రాజ్యాంగం ప్రకారం సమీక్షించలేం -రిటైర్మెంట్ బెనిఫిట్లు అందలేదన్న ఓ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యలు -10 రోజుల్లో సర్కార్ చెల్లించాలని ఆదేశం**




రోమింగ్ న్యూస్ **ప్రతినిధి- హైదరాబాద్**

ప్రభుత్వాల ఉచిత పథకాలపై రాష్ట్ర హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎలాంటి నిధులు, ఆదాయ వనరుల్లేకుండానే ఆర్థికంగా భరించలేని ఉచిత పథకాలను రాజకీయ పార్టీలు ప్రకటించడంతో దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోందని జస్టిస్ నగేశ్ భీమపాక సారథ్యంలోని ఏకసభ్య బెంచ్ పేర్కొంది. ఉచిత పథకాల అమలుతో దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతున్న భారం గురించి ప్రజలు, సభ్య సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపింది. 40 ఏళ్ల సర్వీసు పూర్తి కావడంతో అసిస్టెంట్ ఇంజినీర్‌గా రిటైరైన ఏ.నరేందర్‌రెడ్డి తనకు రిటైర్‌మెంట్ బెనిఫిట్లు చెల్లించడం లేదని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ శుక్రవారం విచారణకు వచ్చింది. పిటిషనర్‌తోపాటు రిటైరైన ఉద్యోగుల తరపు న్యాయవాదులు వాదిస్తూ.. ఉచిత పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని ఆరోపించారు. పరిపాలన పేరుతో ఉచిత విద్యుత్, ఉచిత రవాణా, రుణ మాఫీ, రాయితీలు తదితర పేర్లతో అమలు చేస్తున్న ఉచిత పథకాలకే భారీగా నిధులు ఖర్చు చేస్తున్నదని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై మోయలేని భారం పడుతోందన్నారు. కానీ, రిటైరైన ఉద్యోగుల బెనిఫిట్లు మాత్రం చెల్లించడం లేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. రాజ్యాంగంలోని 226వ అధికరణం ప్రకారం.. ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని, అవి న్యాయ సమీక్ష కిందకు రావని వ్యాఖ్యానించింది. అయితే, ఉచిత పథకాలతో దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతున్న భారం గురించి ఆలోచి ంచాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొంది. పిటిషనర్‌కు రావాల్సిన రిటైర్‌మెంట్ బెనిఫిట్లు పది వారాల్లో చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలిస్తూ పిటిషన్ విచారణను ముగించింది.

# నాసా స్పేస్‌క్రాఫ్ట్

న్యూఢిల్లీ: నాసా ప్రయోగించిన పార్కర్ సోలార్ (ప్రోబ్) స్పేస్‌క్రాఫ్ట్ ఇప్పుడు చరిత్ర సృష్టించనున్నది. ఆ స్పేస్‌క్రాఫ్ట్ సూర్యుడికి అత్యంత సమీపంగా వెళ్లనున్నది. అతిభయంకరమైన వాతావరణం, రేడియేషన్‌ను తట్టుకుని ఆ వ్యోమనౌక .. సూర్యడి సమీపానికి వెళ్తున్నది. డిసెంబర్ 24వ తేదీన సూర్యుడి బహ్యావలయమైన కరోనాకు సమీపంగా పార్కర్ ప్రోబ్ వెళ్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే భగభగ మండే భానుడికి సమీపంగా ఉన్న కారణంగా.. ఆ స్పేస్‌క్రాఫ్ట్ నుంచి కొన్ని రోజుల పాటు సిగ్నల్స్ అందవని తెలిసింది. ఒకవేళ సూర్యడి అగ్నితాపాన్ని తట్టుకుంటే, ఆ స్పేస్‌క్రాఫ్ట్ డిసెంబర్ 27వ తేదీన మళ్లీ సిగ్నల్స్ పంపిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కరోనా లేయర్‌కు సమీపానికి వెళ్లడం వల్ల సూర్యుడు ఎలా పనిచేస్తాడన్న అధ్యయనాన్ని మరింత లోతుగా విశ్లేషించే అవకాశాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. శతాబ్ధాలుగా సూర్యుడి గురించి ప్రజలు స్టడీ చేశారని, కానీ అతి సమీపం నుంచి ఆ వాతావరణాన్ని ఎవరూ అనుభవించలేదని నాసా శాస్త్రవేత్త డాక్టర్ నికోలా ఫాక్స్ తెలిపారు.6 లక్షల 92 వేల కిలోమీటర్ల వేగంతో పార్కర్ ప్రోబ్ ప్రయాణిస్తోంది. సూర్యుడి కరోనాకు సమీపంగా వెళ్తున్న సమయంలో.. పార్కర్ ప్రోబ్ మెషిన్ సుమారు 982 డిగ్రీల సెల్సియస్ వేడిని తట్టుకోవాల్సి ఉంటుంది. 2018లో పార్కర్‌ను తొలిసారి ప్రయోగించారు. ఇప్పటికే ఆ స్పేస్‌క్రాఫ్ట్ 21 సార్లు సూర్యుడిని చుట్టేసింది. సుమారు 4.5 ఇంచుల కార్బన్ కంపోజిట్ షీల్డ్ ఉన్న పార్కర్ స్పేస్‌క్రాఫ్ట్.. చాలా వేగంగా కరోనాను తాకి మళ్లీ బయటి వాతావరణంలోకి రానున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కరోనా చాలా వేడిగా ఉంటుందన్న విషయం తెలిసిందే. కానీ ఎందుకు అక్కడ వాతావరణం అలా ఉందో తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఖగోళశాస్త్రవేత్త డాక్టర్ జెన్నిఫర్ మిల్లార్డ్ తెలిపారు. సూర్యుడి కేంద్రానికి 6.1 మిలియన్ల కిలోమీటర్ల దూరం నుంచి పార్కర్ ప్రయాణించనున్నది.

# భారీ అణు క్షిపణులు.. లేజర్ ఆయుధాలు



భారీ అణు బాలిస్టిక్ క్షిపణులు, లేజర్ ఆయుధాలు, అండర్ వాటర్ డ్రోన్లు, ఐదో తరం యుద్ధ విమానాలు.. ఇలా ఒకటేమిటి ప్రపంచం ఎన్నడూ చూడని అత్యాధునిక ఆయుధ సంపత్తితో చైనా విశ్వరూపమే ప్రదర్శించింది. అమెరికా సుంకాల బెదిరింపుల వేళ.. తన సైనిక బలం ఏమిటో చూపించింది. బీజింగ్‌లో బుధవారం నిర్వహించిన విక్టరీ డే మిలిటరీ పరేడ్‌లో డ్రాగన్ తొలిసారిగా ప్రదర్శించిన రాకాసి అణు క్షిపణి డీఎఫ-5సీ సహా.. పలు అత్యాధునిక ఆయుధాలను చూసి ప్రపంచదేశాలు విస్తుపోయాయి. ముఖ్యంగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి డీఎఫ్-5సీ అందరి దృష్టినీ ఆకర్షించింది. ద్రవ ఇంధనంతో నడిచే ఈ భారీ అణు క్షిపణి రేంజి 20,000 కిలోమీటర్లకుపైనే ఉంటుందని అంచనా..! అంటే ఈ మిస్సైల్ భూగోళంపై ఎక్కడి లక్ష్యాన్నైనా ఛేదించగలదు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ దురాక్రమణపై విజయం సాధించి 80 ఏళ్లవుతున్న సందర్భంగా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) కవాతులో చైనా ఈ ఆయుధ ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఇందులో తొలిసారిగా అధునాతన యుద్ధ విమానాలు, ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు, ఎలాట్రానిక్ యుద్ధ సామగ్రిని ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తోపాటు రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ సహా 26 దేశాల నేతలు హాజరయ్యారు. చైనాలో భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్, పాకిస్థాన్ ప్రధాని షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవుల అధ్యక్షుడు మయిజ్జు కూడా పాల్గొన్నారు. ఈ పరేడ్‌ను 50వేల మంది ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించారు. చైనా ఆయుధ ప్రదర్శనలో ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది డీఎఫ్-5సీ. ఇదొక బాహుబలి మిస్సైల్. దీన్ని ఒక్క వాహనంపై తరలించడం సాధ్యంకాదు. మూడు భాగాలుగా తరలించి.. ఆ తర్వాత అసెంబ్లింగ్ చేసి ప్రయోగిస్తారు. ఇది ధ్వని వేగం కంటే 10 రెట్ల వేగంతో ప్రయాణించగలదు. ఇందులో ఎంఐఆర్‌వీ వ్యవస్థను వినియోగించారు. ఇది ఒకేసారి పలు అణు, సంప్రదాయ వార్‌హెడ్‌లను మోసుకెళ్లగలదు. ఏకకాలంలో పది వేర్వేరు ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని దాడిచేయగలదు. ఈ పరేడ్‌లో డీఎఫ్-5సీ క్షిపణులతోపాటు ఎల్‌వై-1 అనే సరికొత్త లేజర్ ఆయుధం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎనిమిది చక్రాల సాయుధ ట్రక్ హెచ్‌జడ్-155పై అమర్చిన ఈ లేజర్ ఆయుధం.. శత్రు ఆయుధాల్లోని ఆప్టికల్ సెన్సర్లను సమర్థంగా దెబ్బతీయగలదు. సముద్ర యుద్ధ నిబంధనలను ఇది కచ్చితంగా మార్చగలదని రక్షణ రంగ విశ్లేషకులు చెబుతున్నారు. లేజర్ యుద్ధాన్ని కొత్త సైనిక రంగంగా వారు పరిగణిస్తున్నారు. చైనా పరేడ్‌లో డాంగ్‌ఫెంగ్-61 ఖండాంతర క్షిపణిని కూడా ప్రదర్శించింది. దీని రేంజ్ 12వేల కిలోమీటర్లు. డీఎఫ్-41కు ఇది అడ్వాన్స్‌డ్ వెర్షన్. చైనా తొలిసారిగా ఐదో తరం యుద్ధ విమానాలను ప్రదర్శించింది. వైమానిక దళం కోసం రూపొందించిన జే-20, జే-20ఏ, జే-20ఎస్, జే-35ఏతోపాటు నేవీ కోసం జే-35 అనే ఐదు మోడళ్లను పరిచయం చేసింది. ఒక పరేడ్‌లో ఐదు మోడళ్ల అత్యాధునిక స్టెల్త్ ఫైటర్ జెట్లు కనిపించడం ప్రపంచంలో ఇదే తొలిసారని చైనా డైలీ తెలిపింది.

# జిన్‌పింగ్ చాలా స్మార్ట్..

**టారిఫ్ వార్ వేళ చైనా అధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు**



అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై ట్రంప్ 125 శాతం ప్రతీకార సుంకాలు విధించగా.. ప్రతిగా అగ్రరాజ్యంపై చైనా 84 శాతం టారిఫ్‌లు విధించింది. ఈ టారిఫ్ వార్ వేళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రశంసల వర్షం కురిపించారు. జిన్‌పింగ్ చాలా స్మార్ట్ అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. 'జిన్‌పింగ్ చాలా స్మార్ట్. తెలివైన వ్యక్తి. ఎప్పుడు ఏం చేయాలో అతనికి బాగా తెలుసు. దేశం అంటే ఆయనకు అమితమైన ప్రేమ. ఆ విషయం నాకు బాగా తెలుసు. సుంకాలపై వాళ్లు అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుంటారని నేను అనుకుంటున్నా. త్వరలోనే దీనిపై చర్చించేందుకు జిన్‌పింగ్ నుంచి మాకు ఫోన్ కాల్ వస్తుందని భావిస్తున్నా. దానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు. చైనాపై అధిక టారిఫ్‌లు విధించి మరీ ఆ దేశాధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు కురిపించడం ఆసక్తికరంగా మారింది.మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో ఆందోళనలు చెలరేగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రతీకార సుంకాలపై నిర్ణయాన్ని 90 రోజులపాటు వాయిదా వేశారు. చైనా మినహా అన్ని దేశాలకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. చైనాపై మాత్రం వెంటనే పెంచిన సుంకాలు అమల్లోకి రాగా.. తాజా సవరింపులతో డ్రాగన్‌పై ప్రతీకార సుంకాలు గరిష్ఠంగా 125 శాతానికి చేరడం గమనార్హం. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ఇవి గురువారం నుంచి అమల్లోకి రానున్నాయి. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినైట్టెంది.

# సాగునీటి సంఘాలకు మోక్షం



రోమింగ్ న్యూస్ **ప్రతినిధి- హైదరాబాద్**

బెజ్జూరు, సాగునీటి వినియోగదారుల సంఘాలు త్వరలో ఏర్పాటు కానున్నాయి. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల నిర్వ హణ బాధ్యతను ప్రభుత్వం అప్పగించేందుకు సన్నాహాలు చేస్తోంది. స్థానిక సమరం పూర్తయ్యాక సాగునీటి సంఘాలపై దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకొని కన్వీనర్లుగా నీటిపారుదల శాఖ అధికారులను నియమిస్తామని ఇటీవల నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వాటి కింద లస్కర్లు పని చేస్తారని తెలిపారు. జిల్లా లో 100ఎకరాలకు పైగా ఉన్న చెరువులు 147, 100ఎకరాల లోపు 416చెరువులు ఉన్నా యి.- ఉమ్మడి రాష్ట్రంలో..నీటి వనరుల నిర్వహణలో వారిని భాగస్వాము లను చేయాలన్న ఉద్దేశంతో ఉమ్మడి రాష్ట్రంలో 1997లో తొలిసారి సాగునీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. నీటిపారుదల శాఖ అధీనంలోని చెరువులు, ప్రాజెక్టులకు సంఘాలు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. నీటా వనరులను స్థానిక రైతులే నిర్వహించుకునే లక్ష్యం తో అప్పట్లో ప్రభుత్వం తీసుకొచ్చింది. జలాశయాల పరిధిలో సాగునీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలు ఏర్పాటు చేసింది. ఆయకట్టు రైతులు సంఘాలకు సభ్యులు అందులో నుంచి అధ్యక్షులను ఎన్నుకొని కన్వీనర్‌లుగా అధికారులు ఉండి సంఘాలు ఏర్పా టు చేశారు. సంఘాలకు నేరుగా నిధులు విడుదల చేయడంతో కాలువలకు అవసరమైన మరమ్మతు లు, నిర్వహణ పనులు చూసేవి. సంఘాలకు మూడేళ్ల కాలపరిమితి విధించారు. ఆలస్యంగా రెండోసారి 2004లో ఎన్నికలు నిర్వహించారు. ఆ తర్వాత 2010లో ఎన్నికలు జరగాల్సి ఉండగా, అప్పట్లో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం జరుగు తుండడంతో పాత సంఘాలనే కొనసాగించారు. తెలంగాణ ఏర్పాటయ్యాక అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి సంఘాలను పట్టించుకోకపో వడం మూలంగా ఎన్నికలు జరగలేదు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వీటి ఏర్పాటుపై మళ్లీ దృష్టి సారించేందుకు చర్యలు తీసుకుంటోంది.- కోల్పోయిన ఉనికి..ప్రభుత్వం పట్టించుకున్నంత కాలం చురుగ్గా పని చేసిన సాగునీటి సంఘాలు తర్వాత ఉనికి కోల్పోయాయి. పంట కాల్వల మరమ్మత్తులు, నీటిపారుదల రైతులకు సమస్యగా మారింది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
17 అక్టోబర్ 2025




## ట్రంప్‌తో విభేదాలు.. ఆ పోస్టులు చాలాదూరం వెళ్లాయంటూ మస్క్ పశ్చాత్తాపం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. నిన్నమొన్నటి వరకూ చెట్టాపట్టాలేసుకుని తిరిగిన వీరిద్దరూ ఇప్పుడు సామాజిక మాధ్యమాల వేదికగా మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. ట్రంప్‌తో విభేదాలపై బిలియనీర్ తాజాగా స్పందించారు. ఈ మేరకు పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. గతవారం అధ్యక్షుడు ట్రంప్ గురించి తాను చేసిన కొన్ని పోస్టులు చాలా దూరం వెళ్లాయన్నారు. అందుకు తాను చింతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో మస్క్ ఓ పోస్టు పెట్టారు. 'గత వారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి నేను చేసిన పోస్టులు చాలా దూరం వెళ్లాయి. అందుకు నేను చింతిస్తున్నాను' అంటూ అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.కాగా, ఇటీవలే ట్రంప్ యంత్రాంగం తెచ్చిన 'బిగ్ బ్యూటీఫుల్ బిల్లు'ను మస్క్ వ్యతిరేకించడంతోనే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ బిల్లు విషయంలో ట్రంప్‌పై మస్క్ నేరుగానే విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను అభిశంసించి, ఆ స్థానంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలున్నాయని, ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందని, అందుకే దానిని ఆయన బయటపెట్టడం లేదంటూ సంచలన ఆరోపణలు చేశారు.గ్ బ్యూటిఫుల్ బిల్ వ్యవహారంలో మస్క్ తీరుతో తాను విసిగిపోయానంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అంతేకాదు, 'మా బడ్జెట్‌లో నిధులను, బిలియన్ల కొద్దీ డాలర్లను ఆదా చేయాలంటే సులభమైన మార్గం ఎలాన్ మస్క్‌కు ఇచ్చిన ప్రభుత్వ సబ్సిడీలను, కాంట్రాక్టులను రద్దు చేయడమే' అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో టెస్లా షేర్లు 14.3 శాతం నష్టపోయి, 150 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. ఒకే రోజు ఇంత గరిష్ట స్థాయిలో నష్టపోవడం టెస్లా చరిత్రలో ఇదే ప్రథమం. ఇది జరిగిన కొద్ది సేపటికి ట్రంప్‌ను అధ్యక్ష పదవి నుంచి అభిశంసించాలంటూ మస్క్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.


మస్క్ పార్టీ 'ద అమెరికా పార్టీ'?అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత మస్క్ మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకుని మిత్రులిద్దరూ శత్రువులుగా మారిన క్రమంలో మస్క్ కొత్త పార్టీకి శ్రీకారం చుడతారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే విషయాన్ని మస్క్ 'ద అమెరికా పార్టీ' అనే పార్టీ ఏర్పాటు గురించి ఎక్స్‌లో సూచనప్రాయంగా వెల్లడించారు. దీనిపై ఆయన ఇప్పటికే సామాజిక మాధ్యమంలో అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. దీంతో ఈ మిలియనీర్ కొత్త పార్టీ పెట్టడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతున్నది.

## 24 గంటల ముందే టికెట్ కన్ఫమేషన్..
### వెయిటింగ్ లిస్టు ప్యాసింజెర్లకు రైల్వేశాఖ గుడ్ న్యూస్





న్యూఢిల్లీ: రైలు ప్రయాణికులకు రిజర్వేషన్ టికెట్ కన్ఫర్మేషన్ ఇప్పుడు రైలు బయలుదేరడానికి కేవలం నాలుగు గంటల ముందే తెలుస్తోంది. అయితే వెయిటింగ్ లిస్టులో ఉన్న ప్రయాణికులకు తమ టికెట్ కన్ఫర్మేషన్ గురించి రైలు బయలుదేరడానికి 24 గంటల ముందే లిస్టును తయారు చేసే ప్రక్రియపై రైల్వేశాఖ(%ఖఅశ్రీఝఎం%) ట్రయల్స్ నిర్వహిస్తున్నది. దీనిపై రైల్వే మంత్రిత్వశాఖ బుధవారం ప్రకటన చేసింది. పైలెట్ పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపడుతున్నట్లు అధికారులు చెప్పారు.ఒకవేళ ప్రయాణికుల నుంచి పాజిటివ్ స్పందన వస్తే, అప్పుడు ఈ విధానాన్ని అమలు చేసే అవకాశం ఉంటుందని రైల్వేశాఖ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. 24 గంటల ముందే చార్ట్ ప్రిపరేషన్‌పై పైలెట్ ప్రాజెక్టును బికనీర్ డివిజన్‌లో చేపడుతున్నారు. ప్రస్తుతం 4 గంటల ముందు చార్ట్ ప్రిపరేషన్ జరుగుతున్నా.. ఆ సమయానికి 24 గంటలకు పెంచనున్నట్లు తెలస్తోంది. రైల్వే బోర్డు ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ దీనిపై మాట్లాడారు. వెయిటింగ్ లిస్టు కేటగిరీలో ఉన్న ప్రయాణికులు తమ ప్రయాణం గురించి ఆందోళన చెందుతున్నారని, వాళ్లను దృష్టిలో పెట్టుకుని 24 గంటల ముందే టికెట్ కన్ఫర్మేషన్ చేస్తున్నట్లు చెప్పారు.ఒకవేళ టికెట్ కన్ఫర్మ్ అయితే, ఆ ప్యాసింజెర్ టికెట్‌ను రద్దు చేస్తే అప్పుడు అతను ఎక్కువ అమౌంట్ కోల్పోయే ప్రమాదం ఉంది. క్యాన్సలేషన్ పాలసీ ప్రకారం రైలు బయలుదేరడానికి 12 నుంచి 48 గంటల మధ్య కన్ఫర్మ్ టికెట్‌ను రద్దు చేస్తే, అప్పుడు టికెట్ అమౌంట్‌పై 25 శాతం మాత్రమే వెనక్కి ఇచ్చేస్తారు.

## ఆ రక్తపు మరకలు రాజా రఘువంశీవే..
### ఫోరెన్సిక్ రిపోర్టులో వెల్లడి




రాజా రఘువంశీ హత్య కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగు తోంది. మేఘాలయ పోలీసులు కేసులో ప్రధాన నిందితురాలిగా రాజా రఘువంశీ భార్య సోనమ్‌ను ఉత్తరప్రదేశ్ నుంచి, రఘువంశీపై దాడిచేసి హతమార్చిన కిరాయి హంతకులను మధ్యప్రదేశ్ నుంచి ట్రాన్సిట్ రిమాండ్‌పై షిల్లాంగ్‌కు తీసుకొచ్చి సదార్ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు.ఘటనా ప్రాంతంలో రక్తపు మరకలతో దొరికిన షర్టును, కత్తిని, రెయిన్ కోటును స్వాధీనం చేసుకున్న పోలీసులు పరీక్షల ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ఈ పరీక్షల్లో షర్ట్‌పై ఉన్న రక్తపు మరకలు రాజా రఘువంశీవేనని తేలింది. రెయిన్ కోర్టుపైన, కత్తిపైన ఉన్న రక్తపు మరకలను పరీక్షించాల్సి ఉంది. రక్తపు మరకలు ఉన్న షర్ట్ నిందితుల్లో ఒకడైన ఆకాశ్‌దిగా పోలీసులు గుర్తించారు.హత్య సమయంలో ఆకాశ్ షర్ట్‌పై రక్తపు మరకలు పడటంతో అక్కడే తీసేశాడని, ఆ తర్వాత సోనమ్ తన రెయిన్‌కోట్‌ను ఆకాశ్‌కు ఇచ్చిందని, ఘటనా ప్రాంతం నుంచి ఆరు కిలోమీటర్ల దూరం వెళ్లిన తర్వాత ఆకాశ్ రెయిన్‌కోట్‌ను తీసేసి వేరే దుస్తులు ధరించాడని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అదేవిధంగా నిందితుల్లో ఒకడైన ఆనంద్ అరెస్ట్ సమయంలో ధరించిన షర్ట్‌పై కూడా రక్తపు మరకలు ఉన్నాయని, ఆ షర్ట్‌ను కూడా పరీక్షలకు పంపామని, రిపోర్టు రావాల్సి ఉందని పోలీసులు తెలిపారు.కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు.

# 5 వేల మందిని తొలగిస్తున్నాం..
## లేఆఫ్స్ ప్రకటించిన ఇంటెల్




ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా చిప్ తయారీ సంస్థ ఇంటెల్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ వారంలో 5 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది.కాగా, ఇంటెల్ 4 వేల మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించనున్నట్లు ఇటీవలే అంచనాలు వెలువడిన విషయం తెలిసిందే. అయితే, 4 వేల మంది కాదని, 5 వేల మందిని తొలగిస్తున్నట్లు సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ వారంలోనే అమెరికా వ్యాప్తంగా తొలగింపులు ఉంటాయని స్పష్టం చేసింది. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా లే ఆఫ్‌లు అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఒరెగాన్, కాలిఫోర్నియాలో ఎక్కువగా తొలగింపులు ఉంటాయని పేర్కొంది.ఇందులో కాలిఫోర్నియా ఆఫీస్ నుంచి 1,935 మంది, ఒరెగాన్ యూనిట్ నుంచి 2,392 మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నట్లు తెలిసింది. అరిజోనా కార్యాలయం నుంచి 696 మందిపై వేటు పడనున్నట్లు సమాచారం. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్-బు టాన్ (%ూఱజూ-దీబ ఖఱ%) బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్న ఇంటెల్, తన ఉద్యోగుల్లో 20 శాతానికి పైగా తొలగించాలని యోచిస్తోంది. ఇందులో భాగంగానే లేఆఫ్స్‌ను ప్రకటించింది.




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి సుం కాల కత్తి ఝుళిపించారు. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌పై 100శాతం, కిచెన్ క్యాబినెట్లు, బాత్‌రూమ్ వ్యానిటీ... అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి సుం కాల కత్తి ఝుళిపించారు. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌పై 100శాతం, కిచెన్ క్యాబినెట్లు, బాత్‌రూమ్ వ్యానిటీ (సింక్, దాని కింద ఉండే స్టోరేజీ క్యాబినెట్)లపై 50%, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై (కుషన్ ఉన్న సోఫాలు/కుర్చీల వంటివి) 30%, హెవీ ట్రక్కులపై 25% దిగుమతి సుంకాలు విధిస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సుంకాల గురించి ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్' పోస్టు ద్వారా వెల్లడించారు. "అక్టోబరు 1 నుంచి.. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మా ఉత్పత్తులపై 100శాతం సుంకం విధిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులన్నీ విదేశాల నుంచి అమెరికాను వరదలా ముంచెత్తుతున్నాయని.. ఇది చాలా అన్యాయమని.. అమెరికా జాతీయ భద్రతను కాపాడుకోవడం కోసం, ఇతర కారణాలరీత్యా, అమెరికా తయారీ రంగాన్ని రక్షించుకోవడానికే వాటిపై సుంకాలు విధిస్తున్నానని పేర్కొన్నారు. అమెరికాలో తయారీ ప్లాంట్లను నిర్మిస్తున్న కంపెనీలకు (నిర్మాణం మొదలుపెట్టినవి/ఇప్పటికే జరుగుతున్నవి) ఈ సుంకాలు వర్తించవని ట్రంప్ తెలిపారు. ఇప్పటికే అమెరికాలో ఫ్యాక్టరీలు నిర్మించిన కంపెనీలకు ఈ సుంకాలు వర్తిస్తాయా? లేదా అనే అంశంపై స్పష్టత లేదు. ట్రంప్ సుంకాల ప్రకటనతో నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ శుక్రవారం 2.5శాతం పతనమైంది. సన్ ఫార్మా షేరు ధర 4.87శాతం తగ్గి 52వారాల కనిష్ఠానికి (రూ. 1,548), గ్లాండ్ ఫార్మా షేరు 4.7% తగ్గి రూ. 1,880 కి.. బయోకాన్ షేర్ 3.68% తగ్గి రూ.342.85కు చేరాయి. లారస్‌ల్యాబ్స్, ఇప్కా ల్యాబ్స్, దివీస్, జైడస్ లైఫ్, అల్‌కెమ్ ల్యాబ్స్, సిప్లా, అజంతా ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, టొరెంట్ ఫార్మా, అబ్బాట్ ఇండియా, గ్లెన్‌మార్క్ తదితర కంపెనీల షేర్లు 0.8%-3.2% పతనమయ్యాయి. ట్రంప్ విధించిన సుంకాలు బ్రాండెడ్, పేటెంటెడ్ ఔషధాలపైనే కాబట్టి జనరిక్ ఔషధాలకు మినహాయింపు ఉండటంతో ఈ సుంకాల ప్రభావం భారత కంపెనీలపై తక్షణమే పెద్దగా పడదని డాక్టర్‌రెడ్డీస్, సన్ ఫార్మా సహా దేశంలోని 23ప్రముఖ ఫార్మా కంపెనీల సమాహారమైన ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయెన్స్ (ఐపీఏ) సెక్రటరీ జనరల్ సుదర్శన్ జైన్ తెలిపారు. భారత ఫార్మా ఉత్పత్తుల అమ్మకాలను ప్రోత్సహించే ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్స్‌ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్) చైర్మన్ నమిత్ జోషీ ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. మన కంపెనీల ఎగుమతుల్లో ఎక్కువ సాధారణ జనరిక్ ఔషధాలే కాబట్టి.. పెద్దపెద్ద భారతీయ కంపెనీలన్నీ ఇప్పటికే అమెరికాలో కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి కాబట్టి సుంకాల తక్షణ ప్రభావం అంతగా ఉండదన్నారు. భారత్ వీలైనంత త్వరగా అమెరికాతో, ఈయూతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఫౌండేషన్ ఫర్ ఎకనమిక్ డెవల్‌పమెంట్ వ్యవస్థాపక సంచాలకుడు రాహుల్ అహ్లూవాలియా సూచిస్తున్నారు.ఇదిలా ఉండగా.. భారతదేశ ఫార్మా ఉత్పత్తులకు అతిపెద్ద ఎగుమతి మార్కెట్.. అమెరికానే!

ఫార్మెక్సిల్ లెక్కల ప్రకారం.. 2024-25ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు వివిధ దేశాలకు ఎగుమతి కాగా.. అందు లో అత్యధికంగా 31శాతం ఉత్పత్తులు అమెరికాకే వెళ్లాయి. ఆ ఉత్పత్తుల విలువ 8.7బిలియన్ డాలర్లు (దాదాపు రూ.77,138కోట్లు).

## అతిగా లాబీయింగ్ చేయొద్దు.. ట్రంప్‌కు నోబెల్ కమిటీ పరోక్ష హెచ్చరిక

నోబెల్ ప్రైజ్ కోసం డొనాల్డ్ ట్రంప్ తెగ ఆశపడుతున్న నేపథ్యంలో నోబెల్ కమిటీ కీలక వ్యాఖ్యలు చేసింది. లాబీయింగ్‌కు దూరంగా నోబెల్ బహుమతి గ్రహీతల ఎంపిక కోసం ప్రయత్నిస్తామని వ్యాఖ్యానించింది. నోబెల్ శాంతి బహుమతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగా ఆరాటపడుతున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పలు యుద్ధాలను ఆపిన తను కచ్చితంగా నోబెల్ శాంతి బహుమతికి అర్హుడినని విశ్వసిస్తున్నారు. శాంతి స్థాపన కోసం తను చేసిన కృషి గురించి ఇటీవల ఐక్యరాజ్య సమితి సమావేశాల సందర్భంగా ట్రంప్ మరోసారి ప్రస్తావించారు. అయితే, నోబెల్ ప్రైజ్ కోసం ఇంతగా ఆరాట పడటం చివరకు వికటించే అవకాశం ఉందని నోబెల్ కమిటీ కూడా ఇటీవల అభిప్రాయపడింది. ట్రంప్ పేరెత్తకుండా ఈ హెచ్చరికలు చేసింది ఇటీవల ట్రంప్ ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో మాట్లాడుతూ తన అసంతృప్తిని వెళ్ళగక్కారు. 'నేను ఏడు యుద్ధాలను ఆపాను. ఆయా దేశాధినేతలతో నేను స్వయంగా మాట్లాడాను. రోజంతా శ్రమించాను. ఐక్యరాజ్య సమితి నుంచి నాకు ఎలాంటి సాయం అందలేదు. పని చేయని ఎస్కలేటర్, టెలీప్రాంప్టర్ మాత్రమే యూఎన్ నుంచి నాకు వచ్చాయి' అని ట్రంప్ అన్నారు ఈ నేపథ్యంలో నోబెల్ కమిటీ డిప్యూటీ లీడర్ ఆశ్లే టోయే స్పందించారు. 'కొందరు నోబెల్ బహుమతి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. మా నిర్ణయాలను ప్రభావితం చేసేందుకు తీవ్రంగా లాబీయింగ్ చేస్తుంటారు. కానీ మేము నాలుగు గోడల మధ్య బయటి ప్రభావాలు లేకుండా పనిచేసేందుకు ప్రయత్నిస్తుంటాము. అసలు మా మధ్య ఏకాభిప్రాయం కుదరడమే చాలా కష్టం' అని స్పష్టం చేశారు .ఇక డొనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ బహుమతి వచ్చే అవకాశమే లేదని చరిత్రకారుడు ఆస్లే స్వీన్ అన్నారు. గాజా యుద్ధంలో ఆయన ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచారని, రష్యా ఉక్రెయిన్‌ను ఆక్రమిస్తున్న సమయంలో పుతిన్‌కు అనుకూలంగా వ్యవహరించారని గుర్తు చేశారు. దీంతో, ఆయనకు నోబెల్ శాంతి బహుమతి వచ్చే అవకాశం లేదని అన్నారు.



'ట్రంప్ కారణంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా తప్పుకుంది. పారిస్ ఒప్పందం నుంచి కూడా వైదొలగింది. ఇలాంటి వాళ్లకు నోబెల్ ప్రైజ్ రావాలని ఎవరూ కోరుకోరు కదా' అని ఓస్లోలోని పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన నీనా గ్రేగర్ పేర్కొన్నారు.






టోరజా జాతి వారు శవాలను మమ్మీలుగా మార్చి ఇంట్లోనే దాచుకుంటారు. వారు ఇంకా బతికే ఉన్నట్లు భావిస్తారు. శవాలతో అప్పుడప్పుడు మాట్లాడతారు. వారి కోసం కొంత ఆహారాన్ని పక్కకు తీసిపెడతారు. 'స్వతంత్ర దేశంలో చావు కూడా పండగే బ్రదర్' అని ఆకలి రాజ్యం సినిమాలో ఓ పాట ఉంది. దేశంలోని చాలా ప్రాంతాల్లో చావును కూడా ఓ పండుగలా సెలెబ్రేట్ చేస్తారు. అత్యంత ఘనంగా అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఇండోనేషియాలోని టోరజా జాతిలో కూడా ఇదే సంప్రదాయం ఉంది. చనిపోయిన వారి అంత్యక్రియలు అత్యంత ఘనంగా చేయటం అన్నది వందల ఏళ్లుగా వస్తోంది. అయితే, ఈ జాతి వారు చాలా పేద వారు. అయినా కూడా అత్యంత ఘనంగా చనిపోయిన రక్త సంబంధీకుల అంత్యక్రియలు చేస్తారు. ఇందుకోసం లక్షల నుంచి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు. అంత్యక్రియల కోసం తమ జీవిత కాలం దాచిన డబ్బుల్ని కూడా వాడతారు. అంత్యక్రియలకు డబ్బులు లేకపోతే శవాలను మమ్మీలుగా మార్చి ఇంట్లోనే దాచుకుంటారు. వారు ఇంకా బతికే ఉన్నట్లు భావిస్తారు. శవాలతో అప్పుడప్పుడు మాట్లాడతారు. వారి కోసం కొంత ఆహారాన్ని పక్కకు తీసిపెడతారు. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి కొత్త బట్టలు వేస్తారు. ఆ శవాలను తమ కొత్త తరాల వారికి పరిచయం చేస్తారు. కొన్నిసార్లు ఖర్చును తగ్గించుకోవడానికి కూడా చనిపోయిన వారిని మమ్మీలుగా మారుస్తుంటారు. ఇంట్లో వేరే వ్యక్తి చనిపోతే ఇద్దరికీ కలిపి ఒకేసారి అంత్యక్రియలు చేస్తారు. సాధారణంగా ఈ జాతిలో అంత్యక్రియలు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగుతాయి. పెద్ద ఎత్తున అతిధుల్ని పిలుస్తారు. వారికి మాంసాహారం పెడతారు. చనిపోయిన వారి కోసం ఓ గుడిసె కట్టిస్తారు. అందులోనే అంత్యక్రియలు చేస్తారు.


## ఈ వారం అమెరికాకు భారత వాణిజ్య బృందం




అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా తదుపరి దశ చర్చల నిమిత్తం భారతదేశ ఉన్నతస్థాయి వాణిజ్య ప్రతినిధి బృందం ఈ వారం అమెరికాకు వెళ్లనుంది. ఢిల్లీలోని ప్రభుత్వ వర్గాలు సోమవారం ఈ విషయాన్ని వెల్లడించాయి. వాణిజ్య ఒప్పందం దిశగా పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించుకునేందుకు తదుపరి దశ చర్చలు జరపనున్నట్టు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఇంధన, సాంకేతిక రంగాల్లో వాణిజ్యాన్ని విస్తరించడం తదితర అంశాలపై చర్చలు జరపనున్నట్టు తెలిపాయి. అమెరికా నుంచి మరింత సహజ వాయువును కొనుగోలు చేయాలని, పునరుత్పాదక ఇంధన సాంకేతికతలను దిగుమతి చేసుకోవాలని భారత్ భావిస్తోందని ఒక అధికారి చెప్పారు. ఇరుదేశాల మధ్య చర్చలు మంచి పురోగతి సాధించాయన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న కారణంతో భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలను వి?ధంచిన సంగతి తెలిసిందే.

# సూర్యుడికి అతి సమీపంగా పార్కర్ ప్రోబ్..

## చరిత్ర సృష్టించనున్న నాసా స్పేస్‌క్రాఫ్ట్



న్యూఢిల్లీ: నాసా ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్(%ఖుతీఝుతీ  ాశీశ్రీుతీ ాతీశీఎవ%) స్పేస్‌క్రాఫ్ట్ ఇప్పుడు చరిత్ర సృష్టించనున్నది. ఆ స్పేస్‌క్రాఫ్ట్ సూర్యుడికి అత్యంత సమీపంగా వెళ్లనున్నది. అతిభయంకరమైన వాతావరణం, రేడియేషన్‌ను తట్టుకుని ఆ వ్యోమనౌక .. సూర్యడి సమీపానికి వెళ్తున్నది. డిసెంబర్ 24వ తేదీన సూర్యుడి బహ్యావలయమైన కరోనాకు సమీపంగా పార్కర్ ప్రోబ్ వెళ్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే భగభగ మండే భానుడికి సమీపంగా ఉన్న కారణంగా.. ఆ స్పేస్‌క్రాఫ్ట్ నుంచి కొన్ని రోజుల పాటు సిగ్నల్స్ అందవని తెలిసింది. ఒకవేళ సూర్యడి అగ్నితాపాన్ని తట్టుకుంటే, ఆ స్పేస్‌క్రాఫ్ట్ డిసెంబర్ 27వ తేదీన మళ్లీ సిగ్నల్స్ పంపిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కరోనా లేయర్‌కు సమీపానికి వెళ్లడం వల్ల సూర్యుడు ఎలా పనిచేస్తాడన్న అధ్యయనాన్ని మరింత లోతుగా విశ్లేషించే అవకాశాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. శతాబ్ధాలుగా సూర్యుడి గురించి ప్రజలు స్టడీ చేశారని, కానీ అతి సమీపం నుంచి ఆ వాతావరణాన్ని ఎవరూ అనుభవించలేదని నాసా శాస్త్రవేత్త డాక్టర్ నికోలా ఫాక్స్ తెలిపారు.6 లక్షల 92 వేల కిలోమీటర్ల వేగంతో పార్కర్ ప్రోబ్ ప్రయాణిస్తోంది. సూర్యుడి కరోనాకు సమీపంగా వెళ్తున్న సమయంలో.. పార్కర్ ప్రోబ్ మెషిన్ సుమారు 982 డిగ్రీల సెల్సియస్ వేడిని తట్టుకోవాల్సి ఉంటుంది. 2018లో పార్కర్‌ను తొలిసారి ప్రయోగించారు. ఇప్పటికే ఆ స్పేస్‌క్రాఫ్ట్ 21 సార్లు సూర్యుడిని చుట్టేసింది. సుమారు 4.5 ఇంచుల కార్బన్ కంపోజిట్ షీల్డ్ ఉన్న పార్కర్ స్పేస్‌క్రాఫ్ట్.. చాలా వేగంగా కరోనాను తాకి మళ్లీ బయటి వాతావరణంలోకి రానున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కరోనా చాలా వేడిగా ఉంటుందన్న విషయం తెలిసిందే. కానీ ఎందుకు అక్కడ వాతావరణం అలా ఉందో తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఖగోళశాస్త్రవేత్త డాక్టర్ జెన్నిఫర్ మిల్లార్డ్ తెలిపారు. సూర్యుడి కేంద్రానికి 6.1 మిలియన్ల కిలోమీటర్ల దూరం నుంచి పార్కర్ ప్రయాణించనున్నది.

# 6 వేల మంది చిన్నారులకు ఫ్లూ తరహా ఇన్ఫెక్షన్.. మలేషియాలో స్కూళ్ల మూసివేత



మలేషియాలో చిన్నారులు పెద్ద సంఖ్యలో ఫ్లూ తరహా ఇన్‌ఫ్లెక్షన్ల బారిన పడుతున్నారు. ఏకంగా 6 వేల కేసులు వెలుగులోకి రావడంతో అప్రమత్తమైన ప్రభుత్వం పలు స్కూళ్లకు సెలవులు ఇచ్చింది. మలేషియాలో వేల మంది చిన్నారులు ఫ్లూ తరహా వ్యాధి బారినపడటం కలకలానికి దారి తీసింది. కొవిడ్ సంక్షోభం తొలి రోజులను గుర్తుకు తెస్తున్న ఈ పరిణామంతో అప్రమత్తమైన ప్రభుత్వం వెంటనే పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. అయితే, ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేందుకు తగిన అనుభవం వైద్య సిబ్బందికి ఉందని అక్కడి వైద్య శాఖ డైరెక్టర్ జనరల్ మహమ్మద్ ఆజమ్ అహ్మద్ తెలిపారు. ఇన్‌ఫ్లెక్షన్ల వ్యాప్తి నిరోధానికి సంబంధించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా ఫాలో కావాలని స్కూల్ యాజమాన్యాలకు సూచించారు. ఎన్ని స్కూళ్లకు సెలవులు ప్రకటించారనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు దేశ వైద్య శాఖ సమాచారం ప్రకారం, పలు ప్రాంతాల్లో చిన్నారులు ఫ్లూ తరహా ఇన్‌ఫెక్షన్ల బారిన పడ్డారు. 97 ప్రాంతాల్లో కేసుల సంఖ్య అధికంగా ఉంది. అంతకుముందుకు 14 ప్రాంతాల్లో కేసుల సంఖ్య ఎక్కువగా ఉండగా కేవలం వారం రోజుల్లో ఇన్‌ఫెక్షన్ క్లస్టర్ల సంఖ్య 97కు చేరుకుంది. ఇది చాలదన్నట్టు దేశంలో ఎక్స్‌ఎఫ్‌జీ అనే కొత్త కొవిడ్ వేరియంట్‌ను గుర్తించడంతో జనాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. ప్రస్తుత కేసుల్లో 8.2 శాతానికి ఈ వేరియంట్ కారణమని అక్కడి అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ వేరియంట్ వ్యాప్తిని నిశితంగా గమనించాలని డబ్ల్యూహెచ్ఓ ఇప్పటికే ప్రకటించింది. దీన్ని వేరియంట్ ఆఫ్ మానిటరింగ్‌గా వర్గీకరించింది. ఈ వేరియంట్ వేగంగా వ్యాపిస్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో అక్కడ తాజాగా కేసులు పెరగడానికి కారణం తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు మలేషియాలో ఈ ఏడాది ఇప్పటివరకూ 43 వేల కరోనా కేసులు నమోదయ్యాయి. అయితే, గతేడాదితో పోలిస్తే ఇది దాదాపు 50 శాతం తక్కువ. కానీ కొత్త వేరియంట్లు బయటపడుతున్న నేపథ్యంలో మలేషియా ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్‌ల జన్యు క్రమంలో మార్పులను తెలుసుకునేందుకు జీనోమిక్ సర్వేలెన్స్‌ను పెంచింది.

# స్టార్‌షిప్ ప్రయోగం విజయవంతం.. వీడియో వైరల్




స్పెస్ ఎక్స్ సంస్థ చేపట్టిన స్టార్ షిప్ 11వ ప్రయోగం విజయవంతమైంది. సూపర్ హెవీ బూస్టర్‌ను నియంత్రిత విధానంలో గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్ర తీరంలో కూల్చిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పెస్ ఎక్స్ సంస్థ తాజాగా నిర్వహించిన స్టార్ షిప్ రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ప్రపంచంలో అత్యంత భారీ రాకెట్‌గా పేరు పడ్డ స్టార్ షిప్‌ను అంగారక గ్రహంపై మానవ సహిత అంతరిక్షయానం కోసం అభివృద్ధి చేస్తున్నారు. వ్యోమనౌకను పునర్ వినియోగించుకునేలా డిజైన్ చేశారు. ఈ క్రమంలో తాజాగా 11వ పరీక్షను నిర్వహించారు. టెక్సాస్‌లోని స్టార్ బేస్ కేంద్రం నుంచి స్టార్ షిప్ వ్యోమనౌకను సూపర్ హెవీ బూస్టర్ సాయంతో అంతరిక్షంలోకి ప్రయోగించారు. నింగికెగసిన కొద్ది సేపటికే స్టార్ షిప్ నుంచి సూపర్ హెవీ బూస్టర్ విడిపోయింది. అనంతరం నియంత్రిత విధానంలో బూస్టర్‌ను గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రంలో కూల్చేశారు. ఇక శాటిలైట్ నమూనాలతో అంతరిక్షంలో దూసుకెళ్లిన స్టార్ షిప్ దిగ్విజయంగా వాటిని కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం జాగ్రత్తగా హిందూ మహా సముద్రంలో పడిపోయింది ఇక స్టార్ షిప్‌ను లాంచ్ చేసిన సూపర్ హెవీ బూస్టర్ సముద్రంలో కూలిన దృశ్యాలు జనాలను బాగా ఆకట్టుకుంటున్నాయి. రాకెట్ కూడా నియంత్రిత విధానంలో గల్ఫ్ ఆప్ మెక్సికో సముద్ర జలాల్లో కూల్చేశారు. స్టార్ షిప్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన అనంతరం బూస్టర్ జాగ్రత్తగా కిందకు దిగింది. సముద్రమట్టంపై కొద్ది మీటర్ల ఎత్తులో ఉండగా బూస్టర్ ఇంజెన్స్‌ను నిలిపివేశారు. దీంతో ఒక్కసారిగా నీటిలో పడి పేలిపోయింది. భారీ స్థాయిలో అగ్నికీలలు ఎగసిపడ్డాయి. పునర్ వినియోగ రాకెట్‌గా స్టార్ షిప్‌ను స్పేస్ ఎక్స్ అభివృద్ధి చేస్తోంది. తాజా మిషన్‌లో రాకెట్ తమ అంచనాల మేర పని తీరు కనబరిచిందని శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రయోగ డాటాను పూర్తిస్థాయిలో విశ్లేషించి తుది అంచనాకు వస్తామని అన్నారు. ఇది పునర్ వినియోగ రాకెట్ అయినా ప్రయోగ అవసరాల కోసం తాజాగా రాకెట్‌ను సముద్రంలో కూల్చేశారు. టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్.. స్పేస్‌ఎక్స్‌కు సారథ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. గతంలో స్టార్ షిప్ ప్రయోగాలు అనేకం విఫలమైనా దృఢ సంకల్పంతో ముందుడగు వేస్తున్నారు. ఈ క్రమంలో తాజా ప్రయోగం విజయవంతం కావడం స్పేస్ ఎక్స్ శాస్త్రవేత్తలకు కొత్త ఉత్తేజాన్ని ఇచ్చింది.




ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ చాలా అందంగా ఉన్నా రని, ఆమె అద్భుతమైన నాయకురాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. శాంతి ఒప్పందంపై సంతకాల నేపథ్యంలో ఈజిప్ట్‌లో జరిగిన కార్యక్రమంలో ట్రంప్ మాట్లా_డారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ చాలా అందంగా ఉన్నారని, ఆమె అద్భుతమైన నాయకురాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. శాంతి ఒప్పందంపై సంతకాల నేపథ్యంలో ఈజిప్ట్‌లో జరిగిన కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడారు. శాంతి ఒప్పందంపై సంతకం చేసేం దుకు వచ్చిన మెలోనీపై ప్రశంసలు కురిపించారు. ఆమె చాలా అందంగా ఉన్నారంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు 'మెలోనీ చాలా అందంగా ఉన్నారు. నాకు అలా చెప్పే అవకాశం లేదు. అమెరికాలో ఓ మహిళకు అలా చెబితే నా రాజకీయ జీవితం ముగుస్తుంది. కానీ, ఇప్పుడు నేను ఆ అవకాశం తీసుకుంటా. అందంగా ఉన్నారని చెబితే మీకు అభ్యంతరం లేదు కదా. ఎందుకంటే మీరు అలా ఉన్నారు'

అని ట్రంప్ సరదాగా వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలతో మెలోనీతో పాటు వేదికపై ఉన్న అందరూ చిరునవ్వులు చిందించారు.జార్జియా మెలోనీ అద్భుతమైన నాయకురాలని ట్రంప్ కొనియాడారు. శాంతి ఒప్పందం కోస ఈజిప్ట్ వచ్చినందుకు మెలోనీకి ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
17 అక్టోబర్ 2025







## బ్యాంకుల్లో నగదు కొరత పెరుగుతోంది..!
## రుణాలతో పోలిస్తే తగ్గుతున్న డిపాజిట్లు..!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) రెండుసార్లు వడ్డీ రేట్లను 0.50 శాతం తగ్గించింది. ఆ తర్వాత నుంచి బ్యాంకులు డిపాజిట్ రంగంలో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. 2024-25 బ్యాంకుల ఆర్థిక ఫలితాల ప్రకారం.. రుణాలతో పోలిస్తే డిపాజిట్లు బాగా తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం బ్యాంకుల వద్ద పుష్కలంగా నగదు ఉన్నది. కాబట్టి ఈ కొరతతో ఎలాంటి సమస్య లేదు. కానీ, భవిష్యత్తులో బ్యాంకులు నగదు కొరతను ఎదుర్కొనే అవకాశం ఉన్నది.డిపాజిట్లు, రుణాల మధ్య అంతరం చాలా కాలంగా రూ.45-50 లక్షల కోట్ల వద్ద స్థిరంగా ఉందని ఆర్‌బీఐ డేటా పేర్కొంటున్నది. ఏప్రిల్ 18తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు మొత్తం డిపాజిట్లు రూ.228.60 లక్షల కోట్లు కాగా.. రుణాలు రూ.181.86 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏప్రిల్ 4న ఇది వరుసగా డిపాజిట్లు రూ.231.14 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు రూ.184 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. మార్చి 21తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు రూ.225.74 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు రూ.182.43 లక్షల కోట్లుగా ఉన్నాయి.జనవరి 24తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు 221.28 లక్షల కోట్లు కాగా.. రుణాలు 178.74 లక్షల కోట్లుగా ఉన్నాయి. జనవరి 10 నాటికి డిపాజిట్లు 221.50 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు 178 లక్షల కోట్లుగా ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 27తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు 220.63 లక్షల కోట్లు కాగా.. రుణాలు 177.42 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇక డిసెంబర్ నుంచి ఆర్‌బీఐ బ్యాంకుల్లో 8.57 లక్షల కోట్లు అందుబాటులో ఉంచింది.ఇక బ్యాంకుల వారీగా రుణాల పెరుగుదల, డిపాజిట్లను పరిశీలిస్తే.. ఎస్‌బీఐలో డిపాజిట్లు 9.47శాతం.. రుణాలు 12.03శాతం పెరిగాయి. కెనరా బ్యాంకులో డిపాజిట్లు 11శాతం.. రుణాలు 11.74శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడాలో డిపాజిట్లు 10.30శాతం, రుణాలు 12.80శాతం.. యూకో బ్యాంక్‌లో రుణాలు 11.56శాతం, రుణాలు 17.72శాతం.. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో డిపాజిట్లు 9.11శాతం, రుణాలు 14.15శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో రుణాలు 13.44శాతం, రుణాలు 17.76శాతం, ఇండియన్ బ్యాంక్‌లో డిపాజిట్లు 7శాతం, రుణాలు 10శాతం, సెంట్రల్ బ్యాంక్‌లో డిపాజిట్లు 7.19శాతం, రుణాలు 15.24శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 10.56శాతం, రుణాలు 13.74శాతంగా ఉన్నాయి.




## దేశీయ సూచీలకు భారీ నష్టాలు ..
## 640 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్




అమెరికా అప్పులపై అంతర్జాతీయంగా ఆందోళన నెలకొనడం, బాండ్ ఈల్డ్స్ పెరగడం వంటి కారణాలతో అంతర్జాతీయ మార్కెట్లు నష్టాల బాట పట్టాయి. ఆ ప్రభావం దేశీయ సూచీల మీద కూడా బలంగా పడింది. దీంతో బుధవారం భారీగా లాభపడిన సూచీలు గురువారం నష్టాలను మూటగట్టుకున్నాయి. మరోవైపు విదేశీ మదుపర్లు అమ్మకాలకు దిగడం కూడా నెగిటివ్‌గా మారుతోంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలను మూటగట్టుకున్నాయి.బుధవారం ముగింపు ( 81, 596)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 200 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఒక దశలో 100 పాయింట్లకు పైగా నష్టపోయి 80, 489 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. అయితే చివర్లో కాస్తంత కొనుగోళ్ల మద్దతు దొరకడంతో కోలుకుంది. చివరకు 644 పాయింట్ల నష్టంతో 80, 951వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 203 పాయింట్ల నష్టంతో 24, 609 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో సోలార్ ఇండస్ట్రీస్, పీబీ ఫిన్‌టెక్, ఆస్ట్రాల్ లిమిటెడ్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కోల్గేట్, పిరామిల్ ఎంటర్‌ప్రైజెస్, బీఎస్ఈ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 294 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 133 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86గా ఉంది.

## మూడో రోజూ లాభాలే..
## 19,550 ఎగువకు నిఫ్టీ




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడోరోజూ పరుగులు తీశాయి. ఉదయం కాస్త ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించాయి. కానీ, కాసేపటికే కోలుకొని సానుకూలంగా కదిలాయి. మధ్యలో కాస్త తడబడినప్పటికీ.. తిరిగి పుంజుకొని లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్లోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లను ఒకింత కట్టడి చేశాయి.ఉదయం సెన్సెక్స్ 65,671.60 దగ్గర లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 65,831.70 వద్ద గరిష్ఠాన్ని.. 65,601.47 దగ్గర కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 152.12 పాయింట్ల లాభంతో 65,780.26 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 19,564.65 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 19,587.05- 19,525.75 మధ్య ట్రేడైంది. చివరకు 44.90 పాయింట్లు లాభపడి 19,573.70 దగ్గర ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.03 దగ్గర నిలిచింది.సెన్సెక్స్30 సూచీలో సన్‌ఫార్మా, టైటన్, ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్, కోటక్ మహీంద్రా షేర్లు లాభాల్లో ముగిశాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, విప్రో, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, ఏషియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్, ఎంఅండ్‌ఎం షేర్లు నష్టాల్లో స్థిరపడ్డాయి.మార్కెట్‌లోని ఇతర విషయాలు.. ప్రభుత్వరంగ సంస్థలైన ఐఆర్‌ఎఫ్‌సీ, ఎంఎంటీసీ షేర్లు గత మూడు రోజుల్లో 50 శాతానికి పైగా లాభపడ్డాయి. మంగళవారం కూడా ఆ జోరు కొనసాగింది. ఐఆర్‌ఎఫ్‌సీ 8.32 శాతం లాభంతో రూ.72.25 వద్ద ముగిసింది. ఎంఎంటీసీ 20 శాతం పెరిగి రూ.63 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకాయి. ఈరోజు మీడియా రంగ షేర్లు రాణించాయి. డిష్‌టీవీ, నజారా, నెట్‌వర్క్ 18 షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. సైయెంట్, సైయెంట్ డీఎల్‌ఎం షేర్లు ఈరోజు రాణించాయి. ఈ జంట షేర్లు 19 శాతానికి పైగా పెరిగి జీవనకాల గరిష్ఠాలను నమోదు చేశాయి. సైయెంట్ షేర్లు ఇప్పటి వరకు ఈ ఆర్థిక సంవత్సరంలో 140 శాతం వరకు పెరిగాయి. సైయెంట్ డీఎల్‌ఎం షేరు 179 శాతం పుంజుకున్నాయి. రూ.700 కోట్ల సమీకరణకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందని జుపిటర్ వేగన్స్ వెల్లడించింది. సంస్థ షేరు ఈరోజు 5 శాతం పెరిగి రూ.397.40 వద్ద స్థిరపడింది.


## ఎలాన్ మస్క్‌ను చంపేస్తారేమో.. తండ్రి ఆందోళన!



టెస్లా, ఎక్స్ (ట్విటర్) అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్‌ను చంపేస్తారేమోనంటూ స్వయంగా ఆయన తండ్రి ఎరాల్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు.ఎలాన్ మస్క్ అమెరికా ప్రభుత్వ నిర్ణయాలను పెద్ద ఎత్తున ప్రభావితం చేస్తున్నారంటూ 'ది న్యూ యార్కర్' ప్రచురించిన ఓ కథనాన్ని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ది న్యూ యార్కర్ 'ఎలాన్ మస్క్ షాడో రూల్' పేరిట ఓ కథనాన్ని ప్రచురించింది. అంతరిక్షం, ఉక్రెయిన్, సామాజిక మాధ్యమాలు, విద్యుత్ వాహనాల వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై మస్క్ పెద్ద ఎత్తున ప్రభావం చూపుతున్నారని పేర్కొంది. ఉక్రెయిన్ యుద్ధంలో మస్క్ స్టార్‌లింక్ ఉపగ్రహ సేవలు ఎంత కీలకంగా వ్యవహరించాయో కూడా పత్రిక ఉటంకించింది. మరోవైపు 'విదేశాలతో మస్క్ సంబంధాలను పరిశీలించాల్సి ఉంది' అంటూ ట్విటర్ కొనుగోలు సమయంలో అధ్యక్షుడు బైడెన్ చేసిన వ్యాఖ్యలనూ న్యూ యార్కర్ ఈ సందర్భంగా గుర్తు చేసింది.

ఈ కథనాన్ని ఉద్దేశిస్తూ.. ఇది ఎలాన్ మస్క్‌పై దాడే అని ఎరాల్ 'ది సన్' మీడియాతో మాట్లాడుతూ ఎరాల్ అన్నారు. "షాడో ప్రభుత్వ" మద్దతుతోనే ఇది జరుగుతోందని ఆరోపించారు. "ఈ షాడో ప్రభుత్వమే ఎలాన్ మస్క్‌ను అంతం చేస్తుందని మీరు భయపడుతున్నారా?" అని అడిగిన ప్రశ్నకు ఆయన "అవును" అని సమాధానమివ్వడం గమనార్హం. ట్విటర్ కొనుగోలు విషయంలో మస్క్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. అలాగే ఈ సామాజిక మాధ్యమ వేదికపై విద్వేషపూరిత సందేశాలను అనుమతిస్తున్నారన్న ఆరోపణలూ ఎదుర్కొన్నారు. మరోవైపు ఉక్రెయిన్‌కు స్టార్‌లింక్ సేవలను అందించడంపై రష్యా స్పేస్ ఏజెన్సీ చీఫ్ దిమిత్రి రోగోజిన్.. మస్క్‌ను కొన్ని నెలల క్రితం బెదిరించిన విషయం తెలిసిందే. దీన్ని అప్పట్లో మస్క్ చాలా తేలిగ్గా తీసుకున్నారు. అయితే, కొన్ని నెలల తర్వాత రోగోజిన్‌ను రష్యా అధ్యక్షుడు పుతిన్ తొలగించడం గమనార్హం. మరోవైపు మస్క్ నిత్యం అంగరక్షకుల పర్యవేక్షణలో ఉంటున్నారని ఎక్స్ ఉద్యోగులు కొన్ని నెలల క్రితం ఓ ప్రధాన మీడియా సంస్థతో అన్నారు. బహుశా కంపెనీలో ఉద్యోగుల తొలగింపులు, కీలక మార్పుల నేపథ్యంలో ఆయనకు ఇది తప్పదం లేదోమోనని వారు అప్పట్లో వ్యాఖ్యానించారు.

## విండోస్ నుంచి ఇక వర్డ్‌ప్యాడ్ మాయం.. గుడ్‌బై చెప్పనున్న మైక్రోసాఫ్ట్!



కంప్యూటర్ వాడుతున్నవారందరికీ సుపరిచితమైన వర్డ్‌ప్యాడ్ త్వరలో కనుమరుగు కానుంది. భవిష్యత్‌లో రాబోయే ఓఎస్ అప్‌డేట్‌లో దీన్ని మైక్రోసాఫ్ట్ తొలగించనుంది.ఈ మేరకు మైక్రోసాఫ్ట్ అధికారికంగా తన సపోర్ట్ పేజీలో పేర్కొంది. రిచ్‌టెక్స్ట్ డాక్యుమెంట్స్ వాడాలనుకునేవారు ఇకపై మైక్రోసాఫ్ట్ వర్డ్ వినియోగించుకోవాలని సూచించింది. సాధారణ టెక్స్ట్ కోసం నోట్ ప్యాడ్ వినియోగించుకోవాలని అందులో పేర్కొంది.వర్డ్‌ప్యాడ్‌ను తొలుత 1995లో విడుదల చేసిన విండోస్ 95లో మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చింది. అప్పటి నుంచి ఉచితంగా అందుబాటులో ఉంటోంది. చివరిసారిగా విండోస్ 7లో వర్డ్‌ప్యాడ్ యూఐలో మార్పులు చేశారు. ఆ తర్వాతి నుంచి మైక్రోసాఫ్ట్ పూర్తిగా మైక్రోసాఫ్ట్ వర్డ్‌పైనే దృష్టి సారించింది. ఇప్పుడు ఏకంగా విండోస్ 12 నుంచి దాన్ని పూర్తిగా తొలగించాలని మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. భవిష్యత్‌లో ఎలాంటి అప్‌డేట్స్ ఉండవని స్పష్టంచేసింది.అదే సమయంలో నోట్‌ప్యాడ్‌లో ఆటో సేవ్, ఆటో రీస్టోర్ సదుపాయాలను మైక్రోసాఫ్ట్ తీసుకురానుంది. అయితే, సాధారణ టెక్స్ట్ రాసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. ఒకవేళ ఏదైనా డాక్యుమెంట్‌ను రూపొందించాలంటే మాత్రం మైక్రోసాఫ్ట్ వర్డ్‌కు మళ్లాల్సిందే. విండోస్ 365 ప్యాకేజీలో భాగంగా ఇది లభిస్తోంది. దీనికి నెలవారీ, వార్షిక సబ్‌స్క్రిప్షన్ చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు విండోస్ 11కు కొనసాగింపుగా లేటెస్ట్ ఆపరేటింగ్ సిస్టమ్ విండోస్ 12ను వచ్చే ఏడాది తీసుకొచ్చేందుకు మైక్రోసాఫ్ట్ సన్నాహాలు చేస్తోంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
17 అక్టోబర్ 2025



# మెంతి ఆకులతో ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..



మెంతులను మనం వంట ఇంటి పోపు దినుసులుగా ఉపయోగిస్తున్నాం. మెంతుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆయుర్వేద ప్రకారం మెంతులకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారు. మెంతులు కేవలం రుచి కోసమే కాక ఔషధంగా కూడా పనిచేస్తాయి. మెంతులను నీటిలో నానబెట్టి తినవచ్చు. లేదా మెంతులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. అలాగే మెంతి గింజల పేస్ట్‌ను తలకు లేదా ముఖానికి ఉపయోగిస్తారు. ఇక కేవలం మెంతులు మాత్రమే కాదు, మెంతి ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇవి కూడా అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. మెంతి ఆకులను కొందరు కూరల్లో వేస్తుంటారు. దీంతో కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే మెంతి ఆకులను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఆకులతో కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి.. మెంతి ఆకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేందుకు దోహదం చేస్తుంది. తీవ్రమైన మలబద్ధకం ఉన్నా సరే రోజూ మెంతి ఆకులను ఉడకబెట్టి తింటుంటే తగ్గిపోతుంది. మెంతి ఆకులను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మెంతి ఆకుల్లో ఉండే ఫైబర్ మన జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే కడుపు ఉబ్బరం, అజీర్తి, ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ వంటి సమస్యలను మెంతి ఆకులు తగ్గిస్తాయి. ఈ ఆకులను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మెంతి ఆకుల జ్యూస్‌ను ఉదయం తాగుతుంటే కొవ్వును కరిగించుకోవచ్చు. దీంతో బరువు కూడా తగ్గుతారు.

షుగర్ వ్యాధికి..మెంతులను తినడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుందన్న సంగతి తెలిసిందే. అయితే మెంతులు చాలా చేదుగా ఉంటాయి. కనుక వీటిని అందరూ తినలేరు. అలాంటి వారు మెంతి ఆకులను తినవచ్చు. ఇవి కూడా చేదుగానే ఉంటాయి. కానీ మెంతులతో పోలిస్తే వాటి ఆకులు కాస్త తక్కువ చేదుగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకులను తినవచ్చు. వీటిని రసం తీసి తాగవచ్చు. లేదా కూరగా అయినా వండుకుని తరచూ తినవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి మెంతి ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. మెంతి ఆకులు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఇంగువను రోజూ వంటల్లో వాడితే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా..? ఆశ్చర్యపోతారు..!



దేశంలో అనేక రాష్ట్రాలకు చెందిన వారు ఇంగువను తమ వంటల్లో వేస్తుంటారు. ఇంగువను వేయడం వల్ల కూరలకు చక్కని వాసన, రుచి వస్తాయి. ముఖ్యంగా పులిహోర, చారు వంటివి చేసినప్పుడు కచ్చితంగా ఇంగువను వేస్తారు. అయితే ఆయుర్వేద ప్రకారం ఇంగువ అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని పలు ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. ఇంగువతో పలు వ్యాధులను కూడా నయం చేసుకోవచ్చు. వంటల్లో ఇంగువను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. ఇంగువలో పలు ముఖ్యమైన సమ్మేళనాలుఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన లాభాలను అందిస్తాయి.

జీర్ణ వ్యవస్థకు..ఇంగువను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు ఇంగువను ఆహారంలో భాగం చేసుకుంటే ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే ఇంగులో ఉండే కార్మినేటివ్ గుణాలు జీర్ణ వ్యవస్థలో పేరుకుపోయిన వ్యర్థాలను బయటకు పంపుతాయి. గ్యాస్‌ను బయటకు వెళ్లేలా చేస్తాయి. ఇంగువ యాంటీ స్పాస్మోడిక్ లక్షణాలను కలిగి ఉంటుంది. అంటే కడుపు నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అజీర్తి కారణంగా వచ్చే నొప్పితోపాటు కడుపు ఉబ్బరం, గ్యాస్, ఐబీఎస్ వంటి సమస్యల కారణంగా వచ్చే పొట్ట నొప్పి నుంచి కూడా ఇంగువ ఉపశమనాన్ని అందిస్తుంది. ఇంగువను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.

శ్వాసకోశ వ్యవస్థకు..ఇంగువ శ్వాకోస వ్యవస్థను సైతం ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని సహాయంతో దగ్గు, జలుబును తగ్గించుకోవచ్చు. ముక్కు దిబ్బడ నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారు కూడా కూరల్లో ఇంగువను వాడుతుంటే ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా ఆడుతుంది. ఆస్తమా నుంచి బయట పడవచ్చు. ఇంగువలో ఫినోలిక్ సమ్మేళనాలు, బయో యాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఇంగువను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు ఉన్నవారికి ఇంగువ ఎంతగానో మేలు చేస్తుంది.గుండె ఆరోగ్యానికి..ఇంగువలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫినోలిక్ సమ్మేళనాలతోపాటు టానిన్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి.

## ఎండిన బాదం మాత్రమే కాదు.. పచ్చి బాదం కూడా మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది..!



బాదంపప్పును తినడం వల్ల ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. దీన్ని పోషకాహార నిపుణులు సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. బాదంపప్పును రోజుకు 7 లేదా 8 మోతాదులో తీసుకుని రాత్రి పూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ పప్పులను బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తినాలని చెబుతుంటారు. అయితే బాదంకాయలు బాగా పండిన తరువాత వాటిని ఎండబెట్టి వాటిల్లో ఉండే పప్పును సేకరించి విక్రయిస్తారు. కానీ మనకు పచ్చిబాదం కాయలు కూడా లభిస్తాయి. వాటిల్లోని పప్పు అప్పుడప్పుడే తయారవుతుంది. నిజానికి ఈ పప్పును కూడా తినవచ్చు. ఇది జెల్‌లాగా సుతిమెత్తగా ఉంటుంది. కొన్ని ప్రాంతాలకు చెందిన వారు ఎండిన బాదంకంటే పచ్చిబాదంను తినేందుకే అధిక ప్రాధాన్యతను ఇస్తారు. ఇక పచ్చి బాదం కాస్త తియ్యగా, పులుపుగా, వగరుగా ఉంటుంది. ఇది కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ బాదంపప్పు కేవలం ఈ సీజన్‌లో మాత్రమే లభిస్తుంది.

బరువు తగ్గేందుకు..పచ్చిబాదంలోనూ అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో ఎండిన బాదంకన్నా ఫైబర్ కాస్త ఎక్కువగానే ఉంటుంది. ఇది పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో విరేచనం సాఫీగా అవుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పచ్చి బాదంపప్పును తింటే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బరువును నియంత్రణలో ఉంచుతుంది. పచ్చి బాదంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

రోగ నిరోధక వ్యవస్థకు..పచ్చి బాదంలో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు రాకుండా రక్షిస్తుంది. పచ్చిబాదంలో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. అలాగే ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది కనుక ఇవి మన శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్త నాళాల్లో ఉండే క్లాట్స్ కరిగిపోతాయి. రక్త నాళాలు వెడల్పుగా మారి రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి పచ్చిబాదం ఎంతో మేలు చేస్తుంది. దీంతోపాటు గుండె పోటు రాకుండా రక్షిస్తుంది.

చర్మం, శిరోజాల సంరక్షణకు..పచ్చి బాదంలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి కనుక చర్మాన్ని సంరక్షిస్తాయి. ఈ బాదంతో ఫేస్ ప్యాక్ వేసుకుని ఉపయోగించవచ్చు. ఇది ముఖాన్ని కాంతివంతంగా మార్చి యవ్వనంగా ఉంచుతుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలను తగ్గిస్తుంది. పచ్చిబాదంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి జుట్టు పెరిగేందుకు ఎంతగానో సహాయం చేస్తాయి. ఈ బాదంలను పేస్ట్‌లా చేసి హెయిర్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. ఇది జుట్టుకు కావల్సిన పోషణను అందిస్తుంది. శిరోజాలు రాలడాన్ని తగ్గిస్తుంది. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. పచ్చి బాదంలో క్యాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా పచ్చిబాదంలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## పసుపును ఉపయోగించి ఏయే వ్యాధులను ఎలా నయం చేసుకోవాలంటే..?

ద



పసుపు.. దీన్నే గోల్డెన్ స్పైస్ అని కూడా అంటారు. భారతీయులు ఎంతో కాలం నుంచి పసుపును తమ వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నారు. పసుపును పోషకాలకు గనిగా చెబుతారు. ఆయుర్వేదంలోనూ దీనికి ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. పసుపులో ఉండే కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది. ఇది అనేక అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. అయితే పసుపు వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని అందరికీ తెలుసు. కానీ ఏ వ్యాధిని తగ్గించుకునేందుకు దీన్ని ఎలా వాడాలో చాలా మందికి తెలియదు. అందులో భాగంగానే పసుపును ఎలా ఉపయోగిస్తే ఏం ఫలితం కలుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

శ్వాసకోశ సమస్యలకు..

ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో పావు టీస్పూన్ పసుపును, అంతే మోతాదులో నల్ల మిరియాల పొడి, కాస్త అల్లం రసం, దాల్చిన చెక్క పొడి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రాత్రి నిద్రకు ముందు తాగాలి. ఇలా చేస్తుంటే రోగ నిరోధక శక్తి పెరగడమే కాదు గొంతు సమస్యలు తగ్గిపోతాయి. గొంతులో గరగర, నొప్పి, మంట, దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తగ్గిపోతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట సరిగ్గా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. పసుపుతో టీ తయారు చేసి కూడా తాగవచ్చు. నీటిలో కొద్దిగా పసుపు, అల్లం ముక్క, మిరియాల పొడి వేసి మరిగించాలి. అనంతరం దాన్ని వడకట్టి అందులో కొద్దిగా తేనె, నిమ్మరసం కలిపితే చాలు, పసుపు టీ రెడీ అవుతుంది. దీన్ని తాగుతున్నా కూడా పైన చెప్పిన విధంగా ప్రయోజనాలను పొందవచ్చు.

జీర్ణ సమస్యలకు..ఒక టీస్పూన్ పసుపును, 1 టేబుల్ స్పూన్ తేనెను కలిపి ఈ మిశ్రమాన్ని రోజుకు 2 నుంచి 3 సార్లు తీసుకోవాలి. అందులో వీలుంటే కాస్త నల్ల మిరియాల పొడిని సైతం కలపాలి. దీంతో ఆ పదార్థాల్లో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఈ మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు తగ్గిపోతాయి. జీర్ణ సమస్యలు ఉన్నవారు పసుపును గోరు వెచ్చని నీటిలో కలిపి భోజనానికి 30 నిమిషాల ముందు తీసుకోవాలి. దీంతో కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకం సైతం తగ్గుతుంది. ఇక పసుపును ఉపయోగించి గాయాలు, పుండ్లను కూడా త్వరగా మానేలా చేయవచ్చు. ఇందుకు గాను కొద్దిగా పసుపును తీసుకుని అందులో నీరు కలిపి మెత్తని పేస్ట్‌లా చేయాలి. దీన్ని నేరుగా అప్లై చేయాలి. తరువాత కట్టు కట్టాలి. లేదా బ్యాండేజ్ వేయాలి. ఇలా చేస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. ఇన్ఫెక్షన్ అవకుండా ఉంటుంది.

చర్మ కాంతికి..పసుపును ఫేస్ ప్యాక్ తయారీలోనూ ఉపయోగించవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మ సమస్యలను తగ్గిస్తాయి. చర్మం కాంతివంతంగా మెరిసేలా చేస్తాయి. ఒక టీస్పూన్ పసుపులో 2 టేబుల్ స్పూన్ల అలొవెరా జెల్‌ను వేసి కలిపి మెత్తని పేస్ట్‌లా చేయాలి. దీన్ని ముఖంపై రాయాలి. 10 నిమిషాలు ఆగి కడిగేయాలి. ఇలా చేస్తుంటే మొటిమలు, మచ్చలు పోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. పసుపును నొప్పులను తగ్గించేందుకు కూడా ఉపయోగించవచ్చు. కొద్దిగా పసుపును తీసుకుని అందులో కొద్దిగా గోరు వెచ్చని ఆవనూనె లేదా ఆముదం వేసి కలిపి మెత్తని పేస్ట్‌లా చేయాలి. దీన్ని సంబంధిత భాగంపై రాసి శుభ్రమైన వస్త్రంతో కట్టులా లేదా బ్యాండేజ్‌లా కట్టాలి. రాత్రి పూట ఇలా చేయాలి. దీంతో ఆ భాగంలో ఉండే నొప్పి, వాపు తగ్గుతుంది. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈ మిశ్రమం బాగా పనిచేస్తుంది. ఇలా పసుపును వాడితే పలు వ్యాధులు, అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు.

## వర్షాకాలంలో ఈ ఆహారాలను తినండి.. ఎలాంటి రోగాలు రావు..!



ప్రతి ఏడాదిలాగానే ఈ సారి కూడా వర్షాకాలం వచ్చేసింది. కానీ కాస్త ముందుగానే ఈ సీజన్ ప్రారంభమైంది. నైరుతి రుతుపవనాలకు అనువైన వాతావరణం ఉండడంతో ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్రంగా వర్షాలు పడుతున్నాయి. అయితే వర్షాకాలం వస్తూనే అనేక వ్యాధులను, ఇన్‌ఫెక్షన్లను తీసుకువస్తుంది. సీజనల్ వ్యాధులతోపాటు డెంగీ, మలేరియా వంటి జ్వరాలు కూడా ప్రబలేందుకు సిద్ధంగా ఉంటాయి. కనుక ఈ సీజన్‌లో మనం మన ఇమ్యూనిటీని పెంచుకోవాల్సి ఉంటుంది. ఇమ్యూనిటీ పవర్ అధికంగా ఉంటే సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. దీంతోపాటు జ్వరాలు వచ్చినా పెద్దగా నష్టం ఉండదు. త్వరగా కోలుకునే అవకాశాలు ఉంటాయి. ఈ సీజన్‌లో మనం తినే ఆహారంపై కచ్చితంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారాలను తినాలని వారు చెబుతున్నారు.సూప్‌లు, పప్పు దినుసులు..వర్షాకాలంలో సూప్‌లు తాగేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. ముఖ్యంగా కూరగాయల సూప్ లేదా తేలికపాటి చికెన్ సూప్ ఆరోగ్యాన్నిస్తాయి. కూరగాయల సూప్‌లలో అనేక రకాలు ఉన్నాయి. టమాటా, గుమ్మడికాయ, క్యారెట్ లేదా మిక్స్‌డ్ వెజిటబుల్ సూప్‌లను తయారు చేసి తాగవచ్చు. ఇవి శరీరానికి కావల్సిన ద్రవాలను అందజేస్తాయి. సులభంగా జీర్ణం అవుతాయి. అనేక పోషకాలను అందిస్తాయి. సూప్‌లలో అల్లం, వెల్లుల్లి, మిరియాల పొడి వంటి వేసి తాగితే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుంది. ఇవి వ్యాధులు రాకుండా చూస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయ పడతాయి. వర్షాకాలంలో పప్పు దినుసులను అధికంగా తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎర్ర కందిపప్పు, పెసలు తినాలి. ఇవి ప్రోటీన్లు, ఫైబర్ ను అందిస్తాయి. శరీరానికి శక్తి లభించేలా చేస్తాయి. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా రక్షిస్తాయి. చిరుధాన్యాలు..బ్రౌన్ రైస్, ఓట్స్, బార్లీ, చిరు ధాన్యాలను వర్షాకాలంలో తప్పక తినాలి. ఇవి ఫైబర్ అందించడమే కాదు, బరువును నియంత్రణలో ఉంచుతాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. వర్షాకాలంలో వచ్చే జీర్ణ సమస్యలకు చెక్ పెడతాయి. వర్షాకాలంలో కిచిడీని ఆహారంలో భాగం చేసుకోవాలి. పెసలతో తయారు చేసే కిచిడీని తింటే ఎంతో మేలు చేస్తుంది. పోషకాలను అందిస్తుంది. జ్వరం, సీజనల్ వ్యాధుల నుంచి త్వరగా కోలుకునేలా చేస్తుంది. శరీరం యాక్టివ్‌గా ఉండేలా చూస్తుంది. ఈ సీజన్ లో రోజూ పసుపును కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలి.



## సాంప్రదాయ లుక్స్‌లో అనసూయ అందాల మాయ

టాలీవుడ్‌లో యాంకర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అనసూయ భరద్వాజ్, ఇప్పుడు సోషల్ మీడియాలోనూ తన ఫ్యాషన్ లుక్స్ తో ఆకట్టుకుంటుంది. టాలీవుడ్‌లో యాంకర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అనసూయ భరద్వాజ్, ఇప్పుడు సోషల్ మీడియాలోనూ తన ఫ్యాషన్ లుక్స్ తో ఆకట్టుకుంటుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు అందుకు నిదర్శనం. సంప్రదాయ కంచిపట్టు సారీ, వైలెట్ కలర్ బ్లౌజ్ కాంబినేషన్‌తో అందరినీ ఆకట్టుకుంది. ఈ ఫోటోషూట్‌లో ఆమె ధరించిన ఆభరణాలు, మేకప్ మరింత అందంగా హైలెట్ అయ్యింది. అనసూయ ఎప్పటిలాగే తన లుక్స్‌కి కొత్తదనం తీసుకువచ్చేలా ఈసారి కూడా ఫ్యాషన్‌కు సాంప్రదాయాన్ని కలిపి తనదైన స్టైల్‌లో ప్రదర్శించింది. ఆరెంజ్ కలర్ సిల్క్ సారీకి వైలెట్ బ్లౌజ్ జతచేయడం ద్వారా క్లాసీ టచ్ వచ్చింది. బంగారు జుమ్కీలు, వెండి గాజులు, రింగ్‌లు ఆమె లుక్‌కి ప్రత్యేకమైన ఆకర్షణగా మారాయి. సినిమా కెరీర్ విషయానికి వస్తే, అనసూయ యాంకర్‌గా 'జబర్దస్త్' షోతో బుల్లితెరపై ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. ఆ తర్వాత సినిమాల్లోకి అడుగుపెట్టి విభిన్న పాత్రలతో నటిగా తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. క్షణం, రంగస్థలం, పుష్ప: ది రైజ్ వంటి చిత్రాల్లో ఆమె నటన మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా రంగస్థలంలో రంగమ్మత్త పాత్రతో ఆమెకు మంచి పేరు వచ్చింది. ఇక ఇటీవల ఆమె చేసిన కొన్ని సినిమాల్లోనూ యాక్టింగ్ వైవిధ్యాన్ని చూపిస్తూ, గ్లామర్ పాత్రలు కాకుండా ప్రాధాన్యం ఉన్న రోల్స్ ఎంచుకుంటోంది. అదే సమయంలో టెలివిజన్ రంగంలోనూ తన ప్రెజెన్స్ కొనసాగిస్తూ, యాంకరింగ్‌లో తన ఎనర్జీతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తోంది.



## ఆ సినిమాలకు ఓకే.. కానీ ఒక్క కండీషన్..!

బాలీవుడ్ బ్యూటీ నర్గీస్ ఫక్రీ కెరీర్ అంత దూకుడుగా లేదని తెలుస్తుంది. 2011 లో రణ్ బీర్ కపూర్ రాక్ స్టార్ సినిమా తో తెరంగేట్రం చేసిన ఈ అమ్మడు ఆ సినిమా నుంచి వరుస అవకాశాలైతే అందుకుంది కానీ స్టార్ క్రేజ్ తెచ్చుకోవడంలో మాత్రం వెనక పడింది. అయితే తనకు ఇచ్చిన పాత్రల కు మాత్రం తన గ్లామర్ తో స్పెషల్ క్రేజ్ తెచ్చుకుంటుంది నర్గీస్ ఫక్రీ. ఇక బాలీవుడ్ స్టార్స్ తో ఆమె డేటింగ్ రూమర్స్ అప్పట్లో హాట్ న్యూస్ గా మారాయి. తన మార్క్ నటన తో ఆకట్టుకుంటూ వస్తున్న నర్గీస్ ఫక్రి బాలీవుడ్ లో 3 ఏళ్ళుగా సినిమాలు చేయట్లేదు.మరోపక్క పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాతో ఆమె సౌత్ సినిమాల కు ఎంట్రీ ఇస్తుంది. వీరమల్లు సినిమాలో నర్గీస్ ది ఇంపార్టెంట్ రోల్ అని తెలుస్తుంది. ఇక అమ్మడు లేటెస్ట్ ఇంటర్వ్యూలో తను కూడా ఇంటిమేట్ సీన్స్ కి రెడీ అంటుంది. అంతేకాదు ఓటీటీ లో వస్తున్న కొత్త స్టోరీస్ లు చేసేందుకు తాను ఆసక్తిగా ఉన్నానని చెబుతుంది. అవసరమైతే హోమో సెక్స్ లెస్బియన్ పాత్రలో నటించడానికి కూడా తాను వెనకడుగు వేయనని చెబుతుంది. అయితే అలాంటి పాత్రలు కూడా చేయడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదు కానీ వాటి లో న్యూడ్ గా నటించడం మాత్రం తన వల్ల కాదని అంటుంది.

కొందరు భామలు పాత్ర పండించడం కోసం అవసరమైతే న్యూడిటీ షో చేస్తారు. అఫ్కోర్స్ అక్కడ ఒరిజినల్ గా ఏం జరుగుతుంది అన్నది పక్కన పెడితే సినిమా లో మాత్రం నిజంగానే నగ్నంగా ఉన్నారు అన్నట్టుగా చిత్రీకరిస్తారు. కానీ ఓటీటీ వచ్చాక కొన్ని సినిమాల్లో న్యూడ్ సీన్స్ ని కూడా బోల్డ్ గా చూపిస్తున్నారు. ఈ విషయంపై నర్గీస్ లెస్బియన్ హోమో సెక్స్ పాత్రల్లో నటిస్తా కానీ న్యూడిటీ మాత్రం తాను చేయనని ఆ కండీషన్ మీద ఓకే అంటే తాను వెబ్ సీరీస్ లు చేసేందుకు రెడీ అంటుంది అమ్మడు.నర్గీస్ పెట్టిన కండీషన్స్ కి కచ్చితంగా దర్శక నిర్మాతలు ఒప్పుకునే ఛాన్స్ ఉంది. సో అమ్మడు ఇచ్చిన ఈ బంపర్ ఆఫర్ ని ఏ డైరెక్టర్ వాడుకుంటారో చూడాలి. నర్గీస్ లాంటి అందాల భామ తాను కూడా ఇంటిమేట్ సీన్స్ కి రెడీ అంటూ షాక్ ఇస్తుంది. అయితే ఓటీటీ లో ఆడియన్స్ కోరే కంటెంట్ ఇవ్వడం కోసం తారామణులు తమని తాము మార్చుకుంటున్నారని తెలుస్తుంది. మరి నర్గీస్ ఓటీటీ డెబ్యూ ఎలా ఉండబోతుంది అన్నది తెలియాలంటే మరికొన్నాళ్లు వెయిట్ చేయాల్సిందే.



## వాణీ విశ్వనాథ్ కూతుర్ని చూశారా.. తెలుగులో యమ క్రేజ్ గురూ!

ఇదిలా ఉండగా ఇప్పుడు ఒక సీనియర్ హీరోయిన్ కూతురు మాత్రం తెలుగులో భారీ క్రేజ్ సొంతం చేసుకుంది..తన అందాలతో ప్రేక్షకులను అలరిస్తోంది. సినీ ఇండస్ట్రీలో ఒక వెలుగు వెలిగిన తర్వాత.. తమ తదనంతరం తమ వారసులకి కూడా ఇండస్ట్రీలో అదే హోదా కల్పించాలని సెలబ్రిటీలు ప్రయత్నాలు చేస్తూ ఉంటారు.. అందులో భాగంగానే వారసులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తూ.. తమ బాధ్యతను నెరవేర్చుకుంటూ ఉంటారు. అయితే ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాత సక్సెస్ అందుకోవడం అనేది ఆ వారసులపైనే ఆధారపడి ఉంటుంది. నిజానికి వారసులకు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వడానికి ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఉపయోగపడినా నిలదొక్కుకోవడానికి మాత్రం సొంత ప్రతిభ, అదృష్టం కలిసి రావాలి. అప్పుడే తమకంటూ ఒక ఇమేజ్ లభిస్తుంది. ఇప్పటికే ఎంతోమంది సెలబ్రిటీలు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు..అందులో కొంతమంది గ్లోబల్ స్టార్ గా మారితే.. మరికొంతమంది పత్తా లేకుండా పోయారు. ఇదిలా ఉండగా ఇప్పుడు ఒక సీనియర్ హీరోయిన్ కూతురు మాత్రం తెలుగులో భారీ క్రేజ్ సొంతం చేసుకుంది..తన అందాలతో ప్రేక్షకులను అలరిస్తోంది కూడా ఆమె ఎవరో కాదు ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగిన హీరోయిన్ వాణి విశ్వనాథ్ కూతురు. ఒకప్పుడు వాణీ తెలుగు, మలయాళం చిత్రాలలో దాదాపు అందరి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. అలాంటి ఈమె ఇప్పుడు తన కూతుర్ని ఇండస్ట్రీకి పరిచయం చేసింది. వాణీ విశ్వనాథ్ కూతురు ఇప్పటికే మూడు తెలుగు సినిమాలలో నటించగా.. ఇప్పుడు మరో నాలుగో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆమె ఎవరో కాదు వర్షా విశ్వనాథ్. వాణి విశ్వనాథ్ చెల్లెలు ప్రియా విశ్వనాథ్ కుమార్తెనే ఈ ముద్దుగుమ్మ. 2022లో 'రెడ్డి గారి ఇంట్లో రౌడీయిజం' అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది వర్షా విశ్వనాథ్. ఈ సినిమా పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు. మలయాళంలో కూడా ఒక సినిమా చేసింది కానీ అది కూడా ప్రేక్షకులను పెద్దగా అలరించలేదు. ప్రస్తుతం 'మటన్ సూప్' అనే సినిమాలో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇక ఈమె అందం, అభినయానికి ఆడియన్స్ కాదు సెలబ్రిటీలు కూడా ఫిదా అయిపోతున్నారు.. ఫర్ఫెక్ట్ ఫిగర్ మెయింటైన్ చేస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది వర్షా విశ్వనాథ్. వాణి విశ్వనాథ్ కెరియర్ విషయానికి వస్తే.. ఒకప్పుడు తన అందంతో తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ధర్మతేజ, సాహసమే నా ఊపిరి, మామ అల్లుడు, కొదమ సింహం, సర్పయాగం, పరిష్కారం, సామ్రాట్ అశోక, ఘరానా మొగుడు, గ్యాంగ్ మాస్టర్ వంటి సూపర్ హిట్ చిత్రాలలో నటించింది. ఇక మధ్యలో కొంచెం గ్యాప్ తీసుకొని రాజకీయాలలో సందడి చేసిన ఈమె.. ఒక ప్రముఖ పార్టీలో చేరి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పోటీ చేయాలనుకుంది. కానీ తన ఆలోచనను విరమించుకుంది.ఇప్పుడు మళ్లీ సినిమాలలో బిజీ అవుతోంది ఈ ముద్దుగుమ్మ సైమా 2025 తమిళ, మలయాళ విజేతలు వీళ్లే బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటించిన జయ జానకి నాయక సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టిన ఈమె ఆ తర్వాత కూడా పలు చిత్రాలలో నటించింది.

## శంకర వర ప్రసాద్ ముగించేది ఫిక్సైంది!

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో 157 చిత్రం మన శంకరవర ప్రసాద్ షూటింగ్ శర వేగంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో 157 చిత్రం మన శంకరవర ప్రసాద్ షూటింగ్ శర వేగంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. చిత్రీకరణ మొదలైన నాటి నుంచి అనీల్ ఎక్కడా గ్యాప్ ఇవ్వకుండా టీమ్ ని పరుగులు పెట్టిస్తున్నాడు. చిరంజీవి సైతం అంతే ఉత్సాహంగా బరిలో కి దిగడంతో చకాచకా షూటింగ్ పూర్తవుతుంది. షెడ్యూల్స్ ఎక్కడా డిస్టర్బ్ కాకుండా పూర్తవుతున్నాయి. అనీల్ కూడా ఔట్ డోర్ షూటింగ్ కి వెళ్లకుండా వీలైనంత వరకూ హైదరాబాద్ లోనే చుట్టేస్తున్నారు. అవసరమైన సెట్ల ను సమకూర్చుకుని ముగించేస్తున్నారు. నవంబర్ కి ముగింపు అనీల్ సినిమా అంటే పెద్దగా సెట్లు కూడా ఉండవు. వీలైనంత వరకూ రియల్ లొకేషన్స్ లోనే షూటింగ్ పూర్తి చేయడం అనీల్ ప్రత్యేకత. నిర్మాతకు ముందు చెప్పిన బడ్జెట్ లోనే సినిమా పూర్తి చేయడం అనీల్ లో మరో ప్రత్యేకత. సరిగ్గా ఇదే ప్రణాళికను 157కు ఫాలో అవుతూ ముందుకెళ్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ ముగింపు దశకు చేరుకున్నట్లు నిర్మాత సాహూ గారపాటి తెలిపారు. కార్మికులు బంద్ చేయ కుండా ఉంటే అక్టోబర్ కే షూటింగ్ మొత్తం పూర్తయ్యేదన్నారు. ఆ కారణంగా మరో నెల రోజులు అదనంగా పడుతుందని నవంబర్ కల్లా ఎట్టి పరిస్థితుల్లో చిత్రీకరణ పూర్తవుతుందన్నారు. వాయిదా లేని ఒకే ఒక్కడు అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులకు మరో రెండు నెలలు సమయం పడుతుంది. సంక్రాంతి కానుకగా రిలీజ్ ఉంటుందని ప్రారంభోత్సవ సమయంలోనే ప్రకటించిన నేపథ్యంలో చెప్పిన తేదీకే శంకర్ ప్రసాద్ వచ్చేస్తాడని మరోసారి క్లారిటీ వచ్చేసింది. సాధారణంగా అనీల్ సినిమాలు వాయిదా పడవు. ప్రకటించిన తేదీకే సినిమా రిలీజ్ చేయడం అనీల్ కే చెల్లిందే. ఇంత వరకూ ఏ సినిమా విషయంలో డిలేలు జరగ లేదు. వీలైనంత వేగంగా షూటింగ్ పూర్తి చేసి రిలీజ్ చేయడం..అందుకోసం అనీల్ టీమ్ అందర్నీ పరు గులు పెట్టి పని చేయిస్తాడని ఆయనతో పనిచేసిన నటీనటులు..సాంకేతిక నిపుణులు చెబుతుంటారు. రిలీజ్ క్లారిటీ లేని చిత్రం అన్న ట్లుగానే చిరు సంక్రాంతి సందడి షురూ అవుతుంది. ఈ సినిమా కంటే ముందే చిరంజీవి విశ్వంభర ప్రాజెక్ట్ని పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా రిలీజ్ విషయంలో ఇంత వరకూ క్లారిటీ లేదు. షూటింగ్ సహా అన్ని పనులు నెమ్మదిగానే సాగుతున్నాయి. కొన్ని నెలలుగా సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లోనే ఉంది. అవి ఏ దశకు చేరాయి? అన్నది ఇంత వరకూ ఎలాంటి క్లారిటీ కూడా లేదు. ఏడాది ముగిం పుకైనా రిలీజ్ పై క్లారిటీ వస్తుందని మెగా అభిమానులు ఆశిస్తున్నారు.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986